RNI APTEL/25/A0798

# టుడే విదుర

జాతీయ తెలుగు దిన పత్రిక

https://www.todayvidhura.com/

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సంపుటి : 1 సంచిక:76 19-10-2025 ఆదివారం ఎడిటర్ :మద్రి పవీణ్ పేజీలు : 8 వెల 4 /

## శ్వాసకోశ వ్యాధులకు చెక్..

# భారత్ సొంత యాంటీబయాటిక్ 'నాఫిథ్రోమైసిన్'

- భారత్‌లో తొలి స్వదేశీ యాంటీబయాటిక్ 'నాఫిథ్రోమైసిన్' ఆవిష్కరణ
- మొండి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లపై సమర్థవంతంగా పనిచేసే ఔషధం
- క్యాన్సర్, డయాబెటిస్ రోగులకు ఎంతో ప్రయోజనకరం
- హీమోఫిలియాకు జన్యు చికిత్స.. దేశీయంగా తొలి క్లినికల్ ట్రయల్ విజయం
- పరిశోధనల కోసం రూ. 50,000 కోట్లతో ఏఎన్ఆర్ఎఫ్ ఏర్పాటు
- వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై మంత్రి వ్యాఖ్యలు



అమరావతి, అక్టోబర్ 18 (టుడే విదుర): వైద్య పరిశోధన రంగంలో భారత్ ఒక కీలక మైలురాయిని అందుకుంది. దేశంలోనే తొలిసారిగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 'నాఫిథ్రోమైసిన్' అనే కొత్త యాంటీబయాటిక్‌ను అభివృద్ధి చేసినట్టు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హెూదా) డాక్టర్ జితేంద్ర సింగ్ శనివారం ప్రకటించారు. మొండిగా మారిన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో ఈ యాంటీబయాటిక్ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు.

మిగతా 2లో...

## వైసీపీవి అన్నీ కలలే..


# త్వరలోనే వాస్తవాలు బయటకు



విజయవాడ, అక్టోబర్ 18 (టుడే విదుర): సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గత ఐదేళ్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని... ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడు తున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిష్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు.

మిగతా 2లో...

# ఆస్ట్రేలియా పర్యటనకు మంత్రి లోకేష్..



అమరావతి, అక్టోబర్ 18 (టుడే విదుర): ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు మంత్రి. సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. కాగా.. ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. రేపటి (ఆదివారం) నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని లోకేష్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో మంత్రి లోకేష్ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ మేరకు ఎస్‌వీపీలో భాగస్వామ్యం కావాలని ఆహ్వాన లేఖలో పేర్కొంది. ఈ క్రమంలో రేపటి నుంచి ఈనెల 24 వరకు ఆ దేశానికి వెళ్లి మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. మరోవైపు విశాఖ వేదికగా వచ్చే నెల (నవంబర్) 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగనుంది. ఈ సదస్సులో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సిడ్నీ, మెల్‌బోర్న్‌లలో మంత్రి లోకేష్ రోడ్ షోలను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

# కడప అమీన్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా

## సీఎం చంద్రబాబు ఆహ్వానం



- ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కడప దర్గా పీఠాధిపతి
- అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు ప్రత్యేక ఆహ్వానం
- వచ్చే నెల 5 నుంచి 10వ తేదీ వరకు ఉర్సు వేడుకలు
- సీఎంకు ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రతినిధుల బృందం
- పీఠాధిపతి వెంట దర్గా మేనేజర్, ఇతర ముఖ్యులు


అమరావతి, అక్టోబర్ 18 (టుడే విదుర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కడప అమీన్ పీర్ దర్గాలో జరగనున్న వార్షిక ఉర్సు మహోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ నేడు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఉర్సు వేడుకల ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు అందజేశారు. వచ్చే నెల (నవంబర్) 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వారు ముఖ్యమంత్రికి వివరించారు. ఏటా జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పీఠాధిపతి వెంట దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## అమర్నాథ్ గారూ...

# ఆవేశం వద్దు, గుడ్డే ముద్దు:

## గోరంట్ల బుచ్చయ్య చౌదరి

- ప్రతిదీ జగన్ పెట్టిన గుడ్డే అంటే పగిలిపోతుందని గోరంట్ల హెచ్చరిక
- తాను మాట్లాడితే లోకేశ్ ఉరేసుకుంటారని అమర్‌నాథ్ సంచలన వ్యాఖ్యలు
- గూగుల్ డేటా సెంటర్‌పై ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ



అమరావతి, అక్టోబర్ 18(టుడే విదుర):ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మాటల యుద్ధం మరింత ముదురుతోంది. వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ను ఉద్దేశించి చేసిన తీవ్ర వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఘాటుగా స్పందించారు. "పదే పదే జగన్ పెట్టిన గుడ్డే అంటే గుడ్డు పగిలిపోతుంది" అంటూ అమర్‌నాథ్‌కు ఆయన గట్టి హెచ్చరిక జారీ చేశారు. లోకేశ్ గారు చెప్పినట్టు... మీకు, జగన్‌కు సబ్జెక్ట్ తెలియదు, అసలు విషయం తెలియకుండా ఆవేశపడొద్దు... గుడ్డే ముద్దు అని హితవు పలికారు.

2లో

## స్వచ్ఛతలో

# ఏపీకి దేశ వ్యాప్త గుర్తింపు..



శ్రీకాకుళం, అక్టోబర్ 18 (టుడే విదుర):స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్య భగవా నుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు.

2లో

# నిధుల కొరత వాస్తవమే..

## అయినప్పటికీ: మంత్రి నారాయణ



విజయవాడ, అక్టోబర్ 18 (టుడే విదుర): నగరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ.. తూర్పు నియోజకవర్గంలో నిర్వహిం చిన స్వచ్ఛాంధ్ర కార్య క్రమంలో పాల్గొ నటం జరిగిందని.. ఈ కార్య క్రమాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పీఎం మోదీ ఏ నిబంధనలు అయితే పెట్టారో అవే స్వచ్ఛాంధ్రలో ఉన్నాయని తెలిపారు.

2లో

మొదటి పేజీ తరువాయి

# వైసీపీవి అన్నీ కలలే..

# త్వరలోనే వాస్తవాలు బయటకు

కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హెూలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్‌ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్‌తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు.

# అమర్నాథ్ గారూ...

# ఆవేశం వద్దు, గుడ్డే ముద్దు:

అసలేం జరిగిందంటే...

అంతకుముందు, ఏపీకి గూగుల్ రాక నేపథ్యంలో... టీడీపీ, వైసీపీ మధ్య మాటల యుద్ధం మొదలైంది. శుక్రవారం మీడియాతో మాట్లాడిన గుడివాడ అమర్‌నాథ్, మంత్రి లోకేశ్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "లోకేశ్ నన్ను గుడ్డు అంటే, నేను పప్పు అంటాను. దీనివల్ల ప్రజలకు ప్రయోజనం ఏంటి?" అని ప్రశ్నించారు. తాను వెటకారంగా మాట్లాడటం మొదలుపెడితే లోకేశ్ ఉరేసుకోవాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోకేశ్ ను "ట్రోలింగ్‌లో జాతిపిత" అని అభివర్ణించిన అమర్‌నాథ్, ఆయనకు వర్ధంతికి, జయంతికి కూడా తేడా తెలియదని ఎద్దేవా చేశారు.

గూగుల్ డేటా సెంటర్‌పై ప్రశ్నల వర్షం

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో 1.8 లక్షల ఉద్యోగాలు వస్తాయంటూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని అమర్‌నాథ్ తప్పుపట్టారు. ఈ విషయాన్ని గూగుల్ సంస్థతోనే చెప్పించాలని, లేదంటే అధికారికంగా ఒక ప్రెస్ నోట్ విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అది నిజమని తేలితే తామే ప్రభుత్వానికి సన్మానం చేస్తామని అన్నారు. కొన్ని పత్రికల కథనాల ప్రకారం డేటా సెంటర్ వల్ల కేవలం 200 మందికే ఉద్యోగాలు వస్తాయని, దీనికి అవసరమైన నీరు, విద్యుత్, పర్యావరణ అనుమతులపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. తాను కష్టపడి, జగన్ ఆశీస్సులతో ఈ స్థాయికి వచ్చానని, డబ్బులు కట్టి చదువుకోలేదని అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు.

# నిధుల కొరత వాస్తవమే..

# అయినప్పటికీ: మంత్రి నారాయణ

ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుందని.. ప్రతి నెల ఒక థీమ్‌తో ముందుకు వెళ్తున్నామన్నారు. కాలుష్య నివారణ , సోలార్, గ్రీన్ ఎనర్జీ, సూర్య ఘర్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. సూర్య ఘర్‌లో ప్రతి ఒక్కరికి సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో సబ్సీడీ అందిస్తున్నామని తెలిపారు. డ్రైనేజ్ వాటర్‌ను కాల్వలోకి మళ్ళించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014, 2019 లో అనేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని.. కానీ 2019, 2024 మధ్య స్వచ్ఛాంధ్రను పక్కన పెట్టారని మండిపడ్డారు. మళ్ళీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి స్వచ్ఛాంధ్రను పట్టాలు ఎక్కించడం జరిగిందన్నారు. మున్సిపలిటీలో లైట్స్, రోడ్డుపై దృష్టిపెట్టామని చెప్పారు. నిధుల కొరత ఉన్న మాట వాస్తవమని.. గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నందున కొంత ఇబ్బంది ఉందన్నారు. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు వెళు న్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో

# ఏపీకి దేశ వ్యాప్త గుర్తింపు..

సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి .

# శ్వాసకోశ వ్యాధులకు చెక్..

# భారత్ సొంత యాంటీబయాటిక్ 'నాఫిథ్రోమైసిన్'

ఢిల్లీలో జరిగిన ఒక వైద్య సదస్సులో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా క్యాన్సర్ రోగులు, మధుమేహం అదుపులో లేని వారికి ఈ కొత్త ఔషధం ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ఈ ఔషధానికి సంబంధించిన ఆలోచన, అభివృద్ధి, క్లినికల్ ప్రయోగాలు అన్నీ పూర్తిగా భారత్‌లోనే జరగడం ఫార్మా రంగంలో ఆత్మనిర్భరతకు నిదర్శనమని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.ఇదే సందర్భంలో, హీమోఫిలియా వ్యాధికి జన్యు చికిత్సలో కూడా భారత్ చరిత్రాత్మక విజయం సాధించిందని మంత్రి వెల్లడించారు. దేశీయంగా నిర్వహించిన తొలి క్లినికల్ ట్రయల్ విజయవంతమైందని, ఈ చికిత్స ద్వారా 60 నుంచి 70 శాతం వరకు వ్యాధిని సరిదిద్దగలిగామని ఆయన చెప్పారు.

# కౌంటర్ దాఖలుకు ఎనిమిదేళ్లా

**కోర్టులన్నా, కోర్టు ఆదేశాలన్నా పోలీసులకు లెక్కలేదు**

**సివిల్ కేసులో ధర్మవరం పోలీసులపై హైకోర్టు ఆగ్రహం**




అమరావతి, అక్టోబరు18(టుడే విదుర):అనంతపురం జిల్లా ధర్మవరం పట్టణంలోని ఒక సివిల్ వివాదంలో జోక్యం చేసుకోకుండా నిలువరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌లో 8 సంవత్సరాల పాటు పోలీసులు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై హైకోర్టు మండిపడింది. కోర్టులన్నా, కోర్టు ఆదేశాలన్నా పోలీసులకు లెక్కలేదని వ్యాఖ్యానించింది. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యమే ఉండేదని, ఇప్పుడు లెక్కలేనితనంగా వ్యవహరిస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'ఎనిమిదేళ్ల పాటు కేసును పక్కన పడేసి, ఇప్పుడు కౌంటర్ వేస్తాం... అనుమతించాలని కోరడం ఏంటి?' అని నిలదీసింది. ఇలాగే వదిలేస్తే 'ఏళ్ల తరబడి కౌంటర్ వేయకున్నా ఏమీ కాదులే..' అనే ధోరణి పోలీసుల్లో పెరిగిపోతుందని, ప్రజల్లో కోర్టుల పట్ల నమ్మకం పోతుందని పేర్కొంది. నిబంధనల ప్రకారం రిట్ దాఖలైన 180 రోజుల్లో కౌంటర్ వేయాల్సి ఉంటుందని గుర్తుచేసింది. ఈ అసాధారణ జ్యాప్యానికి ఖర్చులు చెల్లించాల్సిందేనని తేల్చిచెప్పింది. కౌంటర్ దాఖలుకు అనుమతిచ్చేందుకు రూ.10 వేలు ఖర్చులు కింద చెల్లించాలని ధర్మవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌కు స్పష్టం చేసింది. వారం రోజుల్లోగా సొమ్మును ఏపీ హైకోర్టు క్లర్క్స్ అసోసియేషన్ వద్ద జమ చేయాలని ఆదేశించింది. విచారణను ఈ నెల 24కి వాయిదా వేస్తూ న్యాయమూర్తి జస్టిస్ బట్టుదేవానంద్ ఉత్తర్వులు ఇచ్చారు.అనంతపురం జిల్లా ధర్మవరంలోని పాత బస్టాండ్ వద్ద తనకున్న రెండు షాపులను ఖాళీ చేయాలని సీఐ, ఎస్ఐ ఒత్తిడి చేస్తున్నారని, వారిని నిలువరించాలని కోరుతూ రాజశేఖర్ అనే వ్యక్తి 2017లో హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేసేందుకు పోలీసులు పలుమార్లు వాయిదాలు కోరారు. ఈ కేసు ఇటీవల విచారణకు రాగా.. ధర్మవరం వన్‌టౌన్ సీఐ నాగేంద్ర కోర్టు ముందు హాజరయ్యారు. లక్ష్మీదేవమ్మ అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రాజశేఖర్‌పై కేసు నమోదు చేశామని 2017లో చెప్పిన పోలీసులు.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. తీవ్రంగా స్పందించిన న్యాయమూర్తి ఇన్‌స్పెక్టర్ నాగేంద్రపై సుమోటో కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభించారు. రాజశేఖర్ వేసిన రిట్ పిటిషన్‌తో పాటు సుమోటో కోర్టు ధిక్కరణ పిటిషన్ రెండూ శుక్రవారం విచారణకు వచ్చాయి.

# ఉద్యోగుల డిమాండ్లపై కదలిక



**ఆర్థిక, పెండింగ్ సమస్యలపై చర్చలు**

**డీఏలపై ఊరట లభించే అవకాశం**

**పెండింగ్ సమస్యలపైనా స్పష్టతకు చాన్స్**

**సానుకూలతతో చర్చించాలని సీఎం ఆదేశం**

**14 ఉద్యోగ సంఘాలకు ఆహ్వానం**

అమరావతి,అక్టోబరు18(టుడే విదుర): ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. డీఏ సహా ఇతర ఆర్థికాంశాలపై ఉద్యోగ సంఘాలతో శనివారం సచివాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సీఎస్ విజయానంద్ చర్చిస్తారు. చర్చలకు రావాలని 14 ఉద్యోగ సంఘాల నేతలకు ప్రభుత్వం ఆహ్వానించింది. మంత్రులతో సమావేశంలో ఆయా ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొననున్నారు. గత కొద్దిరోజులుగా ఉద్యోగులకు సంబంధించిన ఆర్థిక పరమైన డిమాండ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు, సీఎస్ సమీక్షిస్తున్నారు. ఉద్యోగుల పెండింగ్ అంశాల పరిష్కారానికి మార్గం కనుగొనాలని సీఎం సూచించారు. శుక్రవారం ఆర్థిక శాఖ ఈ మేరకు సీఎం చంద్రబాబుకు నివేదిక ఇచ్చింది. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితిని వివరించింది. కొత్త జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చి కొన్ని రోజులే అయినందున రాష్ట్రానికి వచ్చే రాబడిపై అంచనాకు రావడానికి ఇంకొంత సమయం పడుతుందని ఆర్థిక శాఖ అధికారులు సీఎంకు వివరించారు. ఉద్యోగులు కూటమి ప్రభుత్వం మీద ఎంతో నమ్మకంతో ఉన్నారని, వారి పెండింగ్ అంశాలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా బాధితులుగా ఉన్నారని, న్యాయబద్ధంగా వారికి ఇవ్వాల్సిన డబ్బులను కూడా ఇవ్వకుండా వేధించిందని అన్నారు. వారి కష్టాలను కూటమి ప్రభుత్వం గుర్తించిందని, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, విశ్రాంత ఉద్యోగులకు క్రమం తప్పకుండా పెన్షన్ ఇస్తున్నామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఆర్థికాంశాలను కూడా పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యోగ సంఘాలతో ఈ మేరకు చర్చలు జరపాలని మంత్రులు పయ్యావుల, నాదెండ్ల, సత్యకుమార్, సీఎస్ విజయానంద్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉద్యోగుల ఆర్థికాంశాలపై సానుకూలతతో, వారి సమస్యలకు పరిష్కారం చూపే విధంగా చర్చలు జరపాలని, చర్చల సారాంశాన్ని తనకు తెలియజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# మత్తు కోసం మాత్రల



తెనాలి :అఅక్టోబరు18(టుడే విదుర):: గంజాయి స్థానంలో యువకులు మరో మత్తుమందులు సేవిస్తున్నట్లు తల్లిదండ్రులు గుర్తించారు. దానిని విక్రయిస్తున్న షాపు వద్ద ఆందోళన చేయడంతో విషయం బయటపడింది. రూరల్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. అంగలకుదురుకు చెందిన కొంతమంది యువకులు, మైనర్లు ఇటీవలి కాలంలో మత్తులో జోగుతున్నారు. ఓ బాలుడు మత్తుగా ఉండడంతో గమనించిన తండ్రి సోదా చేయగా అల్‌ప్రాజోలం మాత్రల షీట్ లభించింది. ఇది మత్తు ముందుగా గుర్తించిన తల్లిదండ్రులు గ్రామంలో మరికొంతమందిని విచారణ చేశారు. గంజాయికి అలవాటు పడిన యువత అది లభించని సమయంలో ప్రత్యామ్నాయంగా అల్‌ప్రాజోలం టాబ్లెట్స్ ఉపయోగిస్తున్నట్లు నిర్ధారించి, అవి విక్రయిస్తున్న వ్యక్తిని, షాపును గుర్తించారు. బాధిత కుటుంబ సభ్యులు, బంధువులతో కలసి గ్రామ ప్రధాన సెంటరు నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలోని మెడికల్ షాపు వద్దకు వెళ్లి నిర్వాహకుడిని శుక్రవారం రాత్రి నిలదీశారు. షాపు ముందు ఆందోళన చేయడంతో నిర్వాహకుడు పరారయ్యాడు. వెనుక బజారులో ఉన్న ఇంట్లోని కుటుంబ సభ్యులనూ తీసుకుని కనబడకుండా పారిపోయాడు. స్థానికులు దుకాణం వద్ద ఆందోళనను తీవ్రం చేయడంతో సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు అక్కడకు వెళ్లి ఆందోనకారులతో మాట్లాడారు. దుకాణాన్ని మూసివేయించి, స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. కాగా బాలుడి వద్ద అల్‌ప్రాజోలం మాత్రలు లభించినట్లు బాలుడి కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో ఈ విషయం చర్చనీయాంశమైంది. దీనిపై విచారణ చేస్తామని, ఆరోగ్య శాఖ, డ్రగ్ కంట్రోల్ అధికారులను సంప్రదించి మెడికల్ షాపు నిర్వాహకుడిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# వేరుశనగ రైతు బెంగ



**కర్నూలు మార్కెట్‌కు వచ్చిన వేరుశనగ దిగుబడులు**

**కనీస మద్దతుధర రూ.7,263 కాగా, వ్యాపారులు ఇచ్చిన ధర రూ.5,909**

**క్వింటానికి రూ.1,354 నష్టపోతున్న రైతులు**

**పట్టించుకోని మార్కెట్ కమిటీ**

కర్నూలు అగ్రికల్చర్, అక్టోబరు18(టుడే విదుర): ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగకు మద్దతు ధర అందకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు మార్కెట్ యార్డుకు ఉమ్మడి జిల్లాలోని డోన్, పత్తికొండ, పాణ్యం, ఎమ్మిగనూరు, ఆలూరు, తదితర ప్రాంతాల రైతులు శుక్రవారానికి 1215 క్వింటాళ్లను అమ్మకానికి తెచ్చారు.

వ్యాపారుల సిండికేట్ మార్కెట్‌కు వేరుశనగ రావడంతో వ్యాపారులు సిండికేట్ అయ్యారు. గరిష్ట రూ.5,909లు, మధ్యస్థ ధర రూ.5,459లు, కనిష్ట ధర రూ.5,829లు మాత్రమే ధర పలకడంతో రైతులు ఆగ్రహావేశాలకు గురయ్యారు. కేంద్ర ప్రభుత్వం క్వింటానికి రూ.7,263ను మద్దతు ధరగా నిర్ణయించగా ఇక్కడ మాత్రం దాదాపు రూ.1354లు తగ్గించడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కమిటీ అధికారులు కార్యాలయానికే పరిమితం అవుతూ తమను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రస్తుత ధర ప్రకారం విక్రయిస్తే తవ్రంగా నష్టపోయి అప్పులపాలు అవుతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి, మద్దరు ధర వచ్చేలా చూడాలని కోరుతున్నారు

# అలిపిరి సమీపంలో చిరుత సంచారం

తిరుమల, అక్టోబరు18(టుడే విదుర): తిరుపతిలోని అలిపిరి తనిఖీ కేంద్రం సమీపంలో తెల్లవారుజామున ఒక చిరుత చక్కర్లు కొట్టింది. తిరుమల రెండో ఘాట్ రోడ్డులో అలిపిరి టోల్‌గేట్‌కి వంద మీటర్ల దూరంలో 3 గంటల సమయంలో చిరుత రోడ్డుపైకి వచ్చింది. తిరుమలకు వెళుతున్న వాహనదారులు చిరుతను రోడ్డుపై చూసి షాకయ్యారు. ఈ



సమాచారంతో టీటీడీ భక్తులను అప్రమత్తం చేసింది.

# రూ.1.32 కోట్ల బయో ఉత్పత్తులు సీజ్



గుంటూరు అక్టోబరు18(టుడే విదుర): నగరంలోని బయో స్టీములేట్ తయారీదారులు, టోకు వర్తకులు, రిటైల్ దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేశారు. ఏడు టోకు దుకాణాలలో రూ.1,01,15,508 విలువైన బయో స్టీములేట్ ఎరువుల అమ్మకాలను నిలిపేశారు. 13 రిటైల్ దుకాణాల్లో రూ.26,10,613 లక్షల విలువైన బయోస్టీములేట్ అమ్మకాలు, పార్సెల్ సర్వీసులో రూ.5,15,566 విలువైన సరుకును సరైన పత్రాలు చూపని కారణంగా, మొత్తంగా రూ.1.32 కోట్ల బయో స్టీములేట్ ఎరువులను అమ్మకాలు నిలిపేశారు. తనిఖీల్లో గుంటూరు, మంగళగిరి, పొన్నూరు, తెనాలి ఎడిఎలు ఎన్.మోహనరావు, టి.శ్రీనివాసరావు, వి.కోటేశ్వరి, ఆర్.విజయబాబు, ఇతర ఎడిఎలు సిహెచ్.తిరుమలదేవి, ఐ.సునీత పాల్గొన్నారు

# నాణ్యతలేని గుడ్లు.. విద్యార్థులకు రావా రోగాలు

గుమ్మలక్ష్మీపురం :అక్టోబరు18(టుడే విదుర):మండలంలోని పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు పంపిణీ చేస్తున్న గుడ్లు నాణ్యత లేకపోవడంతో వండేసరికి నల్లటి రంగులోకి మారుతున్నాయి. చెడిన గుడ్లని తింటే విద్యార్థులకు రోగాలు రావా అనే ప్రశ్న వినిపిస్తోంది. కాలం చెల్లిన గుడ్లను వసతి గృహాలకు సరఫరా చేయడంతో కుళ్లిన గుడ్లు విద్యార్థులకు వండి పెడితే వ్యాధులు బారిన పడక తప్పదని వార్డెన్లు ఆందోళన చెందుతున్నారు. ఇందులో భాగంగానే దుడ్డుఖల్లు ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం ఉడకబెట్టిన గుడ్లు నల్లగా మారాయిని వార్డెన్ తెలిపారు. వందలాది మంది విద్యార్థుల ఆరోగ్య



రక్షణ దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన గుడ్లు పంపిణీ చేయాల్సిన కాంట్రాక్టర్ నిల్వ ఉన్న గుడ్లు పంపిణీ చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని వార్డెన్లు చెబుతున్నారు. నాణ్యతలేని గుడ్లు విషయమై ఎన్నోసార్లు జిసిసి అధికారులకు, టెండర్‌దార్లకు చెబుతున్నా పట్టించు కోవడం లేదని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.

# వేళకు సరిగా బస్సులు నడపాలి



ఉరవకొండ,అక్టోబరు18(టుడే విదుర): కళాశాల వేళలకు అనుగుణంగా బస్సులు నడపాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఆ మేరకు స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. బల్లనగుడ్డం, పాల్తూరు, గోవిందువాడ, హెన్నూరు మార్గాల్లో బస్సు సర్వీసులు నడపాలని అధికారులను విన్నవించినా పట్టించుకోలేదన్నారు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వాపోయారు. విద్యార్థుల రాస్తారోకోతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. విద్యార్థులకు పోలీసులు సర్దిచెప్పి ఆందోళనను విరమింపజేశారు.

# రబీ నుంచి ఓటీపీతోనే ఎరువులు: రాజశేఖర్

అమరావతి, అక్టోబరు18(టుడే విదుర): రబీ సీజన్ నుంచి తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వ యాప్ ద్వారానే ఎరువులను విక్రయించాలని వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ స్పష్టం చేశారు. రబీ సీజన్ సన్నద్ధతపై తాడేపల్లిలోని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ, 26 జిల్లాల వ్యవసాయ, మార్క్‌ఫెడ్ అధికారులతో రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. రాజశేఖర్ మాట్లాడుతూ 'రబీలో రైతుల ఆధార్ నంబర్ ద్వారా వెబ్‌ల్యాండ్‌లో భూ కమతం, వ్యవసాయ విశ్వవిద్యాలయ సిఫారసు ప్రకారం సీజన్‌లో దశల వారీగా ఎరువుల కేటాయింపు జరుగుతుంది. రైతుకు వచ్చిన ఓటీపీని ఎరువుల పంపిణీ కేంద్రంలో నమోదు చేయాలి' అని సూచించారు.

వ్యవసాయశాఖలో పదోన్నతులు

వ్యవసాయశాఖలో 20 మంది డిప్యూటీ డైరెక్టర్లకు జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతి లభించింది. 2024-25 ప్యానల్ సంవత్సరంలో



వీరికి తాత్కాలిక పదోన్నతులు కల్పించి, పోస్టులు కేటాయిస్తూ ప్రభుత్వం వేర్వేరు ఉత్తర్వులు జారీ చేసింది.

# సమస్యలు పరిష్కారం అయ్యేవరకూ పోరాటం



గుంటూరు :అక్టోబరు18(టుడే విదుర):విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, జెఎల్‌ఎం గ్రేడ్-2ల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు, కార్మికులు ఐక్య పోరాటాలు చేయాలని ఏపీ విద్యుత్ స్ట్రగుల్ కమిటీ జిల్లా చైర్మన్ దాసరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ భవన్ ఎదుట ధర్నా చేశారు. ధర్నాకు వి.రాంప్రభాకర్, జి.నాగరాజు అధ్యక్షత వహించారు. విద్యుత్ యాజమాన్యం జెఎసి నాయకులతో చర్చలకు మద్దతుగా చేపట్టిన ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, జిల్లా నాయకులు సుబ్బారెడ్డి మాట్లాడారు. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసేవరకు, వన్ ఇండిస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ అమలు చేసి, గ్రేడ్-2 కార్మికులకు న్యాయం చేసేవరకు, పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించే వరకు పోరాటాలు కొనసాగించాలన్నారు. కారుణ్య నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలని, నగదురహిత అపరిమిత మెడికల్ పాలసీని వర్తింపజేయాలని, కాంట్రాక్టు కార్మికులకు రూ.కోటి ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల విద్యుత్ సంస్థకు రూ.192 కోట్ల భారం తగ్గుతుందని, తద్వారా వేతనాలలో వ్యత్యాసాన్ని నివారించవచ్చని, అరియర్స్ చెల్లించవచ్చని, పీస్‌రేట్ వర్కర్లయిన ఎస్‌పిఎం స్టోర్స్ హమాలీలకు, మీటర్ రీడర్లకు, పిసీఎలకు, ఎటిఎం లాంటి అనేకమందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం చెల్లించవచ్చని చెప్పారు. అర్హత కలిగిన ఉద్యోగులకు, జేఈ, జేఏ, కన్వర్షన్ ఇవ్వాలని ఒకవైపు ధరలు పెరుగుతున్న పెండింగ్ డిఏలు విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు శాంతియుత వాతావరణంలో పరిష్కరించాలని, లేకుంటే సమ్మెకు సైతం సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ధర్నాకు మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ సలీం, ఆవాజ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.ఎ.చిష్టీ, 104 ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.సురేష్‌కుమార్, ప్రధానకార్యదర్శి శ్రీహర్ష మద్దతు తెలిపారు. విద్యుత్ సిఐటియు యూనియన్ నాయకులు పవన్, రాంబాబు పాల్గొన్నారు.

# ఇంటి స్థలం కోసం జనం నినాదం..

మంగళగిరి :అక్టోబరు18(టుడే విదుర): అద్దె ఇళ్లల్లో ఉంటూ అద్దెలు చెల్లించలేక ఆర్థికంగా అవస్థలు పడుతున్న వేలాది మంది తమకు ఇళ్ల స్థలాలు కావాలని నినదించారు. ప్రధానంగా మహిళలు భారీగా తరలిరావడంతోపాటు అర్జీలను పట్టుకుని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బైటాయించారు. వికలాంగులు, వృద్ధ మహిళలు సైతం భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో మహాధర్నాకు దిగిన జనం అనంతరం తమ దరఖాస్తులన్నింటినీ అధికారులకు ఇచ్చారు. తమకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమిషనర్‌కు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. తొలుత సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్‌లాల్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో 20 వేల మందికి ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలే లేని 20 వేల నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై తన పాదయాత్ర సందర్భంగా లోకేష్ శిలాఫలకం సైతం వేసి హామీనిచ్చారని గుర్తు చేశారు. ఆయన హామీనిచ్చి 16 నెలలు గడుస్తున్న ఇంతవరకు అర్హుల జాబితాను ప్రకటించలేదన్నారు. పారిశ్రామిక వేత్తలకు వేల ఎకరాలను కూటమి ప్రభుత్వం పంచి పెడుతోందని, పేదలను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మంగళగిరి నియోజకవర్గంలో పేదలు అనేక రకాల భూముల్లో ఇళ్లేసుకుని నివాసం ఉంటున్నారని, వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల స్థలంతోపాటు ఇళ్లనూ నిర్మించాలన్నారు. సిపిఎం జిల్లా నాయకులు డి.శ్రీనివాస్ కుమారి మాట్లాడుతూ సమస్యపై ప్రభుత్వం



సత్వరం స్పందించకుంటే దశలవారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, తాడేపల్లి మండల రూరల్ కార్యదర్శి పి.కృష్ణ, మంగళగిరి మండలం రూరల్ కార్యదర్శి యు.దుర్గారావు మాట్లాడారు. నాయకులు జెవి రాఘవులు, పి.బాలకృష్ణ, డి.వెంకట్‌రెడ్డి, ఎం.బాలాజీ, వై.కమలాకర్, ఎం.చంద్రారావు, ఎస్.గణేష్, షేక్ ఎర్రపీరు, ఎం.భాగ్యరాజు, వి.వెంకటేశ్వరరావు, ఆర్.వి.రాఘవయ్య, వి.దుర్గారావు, పి.గిరిజ, కె.వెంకటేశ్వరరావు, ఎన్.విజయబాబు, కె.సాంబయ్య, షేక్ గన్ను, జి.బాబువరప్రసాద్, జి.అజరు కుమార్ పాల్గొన్నారు.

# నూతన కౌలు చట్టాన్ని వెంటనే తీసుకు రావాలి



తాళ్లరేవు అక్టోబరు18(టుడే విదుర):నూతన కౌలు చట్టం వెంటనే తీసుకురావాలని, అన్నదాత సుఖీభవలో భాగంగా రూ.20 వేలు కౌలు రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలని కోరుతూ ఎపి కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన సిసిఆర్‌సి చట్టాన్ని రద్దు చేసి భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డు ఇస్తానని చెప్పిన కూటమి ప్రభుత్వం 18 నెలలు అయినా నేటికీ నూతన కౌలు చట్టం తీసుకురాలేదన్నారు. జిల్లాలో 1,50,000 మంది కౌలు రైతులు ఉన్నప్పటికీ 54,000 మందికి మాత్రమే కౌలు కార్డులు ఇచ్చి అందులో 20 శాతం మంది కూడా ప్రభుత్వ రాయితీలు రావడం లేదన్నారు. కౌలు గుర్తింపు కార్డులు లేకపోవడంతో పండించిన పంట సైతం అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు 2024 ఈ ప్రభుత్వం ఎగ్గొట్టిందని 2025 కూడా ఇంకా రెండు నెలల మాత్రమే గడువు ఉందని ఇప్పుడైనా ఈ డబ్బులు పడతాయో లేదో ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నిజమైన సాగుదారులకు అన్నదాత సుఖీభవ వేయకుండా సొంత రైతులకు మాత్రమే వేసిందని సాగు చేసే కౌలు రైతులకు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. నూతన కౌలు చట్టం ప్రభుత్వం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ సూరిబాబు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు కన్నీడి లక్ష్మణరావు, గుబ్బల పండు ,పలివెల సింహాచలం, సంగాడి నూకరాజు, పంతాడి ఆదినారాయణ, పితాని సత్యనారాయణ, మేడిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

# అద్దంకికి డయాలసిస్ సెంటర్ ఏఆర్టీ కేంద్రాలు మంజూరు

అద్దంకి,అక్టోబరు18(టుడే విదుర): అద్దంకి నియోజకవర్గానికి డయాలసిస్, ఏఆర్‌టీ కేంద్రాలు మంజూరైనట్లు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అద్దంకికి 5 బెడ్‌ల డయాలసిస్ సెంటర్, ఏఆర్టీ(యాంటీ రె ట్రోవిరల్ థెరఫీ కేంద్రం) మంజూరయ్యాయన్నారు. త్వరలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డయాలసిస్ సెంటర్ ద్వారా కిడ్నీ రోగులకు, ఏఆర్టీ సెంటర్ ద్వారా హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్థులకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. రెండు కేంద్రాలకు సంబంధించి భవనాల నిర్మాణం, ఆధునిక వైద్య పరికరాలు, అవసరమైన ఇతర వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కిడ్నీ వ్యాధి తో బాధ పడుతున్న రోగులు ఇప్పటి వరకు ఒంగోలు, గుంటూరు తదితర పట్టణాలకు వెళ్లాల్సి రావడంతో ఇబ్బంది పడుతున్నారు. అద్దంకిలో ఏర్పాటు కానున్న నేపధ్యంలో అద్దంకి నియోజకవర్గంతో పాటు దర్శి నియోజకవర్గంలోని పలు గ్రామాల కిడ్నీ రోగులకు అద్దంకి లోనే డయాలసిస్ చేయించుకునే అవకాశం ఏర్పడుతుంది. కూటమి ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు



విస్తరణ దిశగా చర్యలు చేపడుతుందని రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకికి డయాలసిస్, ఏఆర్టీ కేం ద్రాలు మంజూరు చేసిన కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ?ధన్యవాధములు తెలిపారు.

# కల్తీ టిఫిన్ తిని 20 మందికి అస్వస్థత



అంబాజీపేట, అక్టోబరు18(టుడే విదుర): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అం బాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన 20 మంది కల్తీ అల్పాహారం తిని అస్వస్థతకు గురయ్యారు. బుధవారం జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిం ది. వీరంతా అంబాజీపేటలో ఉన్న హెూటల్‌లో బుధవారం ఉదయం టిఫిన్ తిని అస్వస్థతకు గురయ్యారు. ఫుడ్‌పాయిజన్ కావడంతో అం బాజీపేట, అమలాపురంలోని పలు ప్రవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మాచవరం గ్రామ పరిధిలోని బెహరవారి అగ్రహా రం, అంబేద్కర్‌నగర్లకు చెందిన 20 మంది స్థానికంగా ఉన్న ఓ బెల్లం తయారీ కేంద్రం, భవన నిర్మాణ పనుల నిమిత్తం వెళ్లారు. అం బాజీపేటలోని ఓ హెూటల్ నుంచి బుధవారం ఉదయం తీసుకువచ్చిన టిఫిన్ తిని అస్వస్థత కు గురయ్యారు. స్థానిక ఆర్ఎంపీల వద్ద చికి త్స తీసుకున్నారు. అయినప్పటికి వీరోచనాలు, వాంతులు తగ్గకపోవడంతో స్థానికంగా ఉన్న ప్రవేట్ ఆసుపత్రుల్లో చేరారు. ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్న వారిని పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు, ఎస్ఐలు చిరంజీవి, శివకృష్ణ పరామర్శించి వివరాలు సేకరించారు.

# గిరిజనుడ్ని రప్పించేందుకు చర్యలు చేపట్టాలి : సిపిఎం

పాచిపెంట :అక్టోబరు18(టుడే విదుర):జమ్మూ కాశ్మీర్‌లో చిక్కుకుపోయిన పెద్దగడ్డ జలాశయం నిర్వాసిత గ్రామం ఎర్రడ్ల వలసకు చెందిన గిరిజనుడు బడ్నాన చిన్నారావును తీసుకొచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు జన్ని రామయ్య డిమాండ్ చేశారు. వచ్చిన కథనానికి స్పందించి ఆయన చిన్నారావు తల్లి బడ్నాన చిన్నమ్మిని పరామర్శించారు. కుమారుడు రాలేదని ఆమె మంచం పట్టింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారావును భద్రంగా తీసుకొచ్చి అప్పగిస్తామని చెప్పిన జిల్లా అధికారులు మాట తప్పారని,



ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. చిన్నారావును గత ఏడాది పనులు కోసం ఒక వ్యక్తి శ్రీకాకుళం జిల్లా నుండి కృష్ణ అనే వ్యక్తి వచ్చి టంగుటూరు ప్రాంతానికి రొయ్యలు చెరువులు పనుల కోసం తీసుకువెళ్లి నిర్లక్ష్యంగా వదిలేయడం వలన తప్పిపోయాడని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా సిబ్బంది వద్ద ఉన్నట్లుగా స్థానిక పోలీసులు తెలిపారని చెప్పారు. ఈ విషయంపై సిపిఎం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గౌరవ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు వినతిపత్రం ఇవ్వగా ఆయన స్పందించి భద్రంగా చిన్నారావుని కుటుంబ సభ్యులకి అప్పగిస్తామని చెప్పారని గుర్తు చేశారు. కానీ రెవెన్యూ యంత్రాంగం ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఆ కుటుంబ సభ్యులు పేదవారు కావడంతో వెళ్లి రావడానికి కూడా ఆర్థికమైన సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో చిన్నారావును రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం గిరిజన సంక్షేమశాఖా మంత్రి సంధ్యారాణి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

# బాల్య వివాహాలను నియంత్రించాలి



శ్రీకాకుళం కలెక్టరేట్,అక్టోబరు18(టుడే విదుర): బాల్య వివాహాలను నియంత్రించాలని సర్వశిక్షా అభియాన్ ఏపీసీ శశి భూషణ్ అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సంద ర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని ప్రధాన మార్గాల్లో విద్యార్థినులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఐసీడీ ఎస్ పీడీ ఐ.విమల మాట్లాడుతూ జిల్లాలో బాలికా సంర క్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సూర్య మహల్ కూడలి వద్ద మానవహారం నిర్వ హించారు. బాలికల రక్షణకు మద్దతుగా పాల్గొన్న వారితో సంతకాల సేకరణ చేపట్టారు. విద్యార్థి నులకు వ్యాసరచన, డ్రాయింగ్, సాంస్కృ తిక పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అంద జేశారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, బాలల రక్షణ అధికారి కేవీ రమణ, మిషన్ కోఆర్డినేటర్ డి.ఉమామహేశ్వరి, నోడల్ అధికారి కె.మణెమ్మ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్రరావు, ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన విత్తనాలు, పురుగు మందులు సీజ్



పూసపాటిరేగ అక్టోబరు18(టుడే విదుర):: మండల కేంద్రంలోని కొవ్వాడ రోడ్డు లేఅవుట్లో అక్రమంగా మొక్కజొన్న విత్తనాలు, కలుపు నివారణ మందులు నిల్వలను శనివారం వ్యవసాయ అధికారులు గుర్తించారు. మండల వ్యవశాయశాఖ వీటిని శుక్రవారం వీటిని సీజ్ చేసింది. ప్రముఖ అడ్వాంట కంపెనీకి సంబంధించిన మొక్కజొన్న విత్తనాలుగా గుర్తించారు. ఇదే పరిశ్రమ గతేడాదికూడా ఇదే విధంగా అక్రమంగా నిల్వచేసి రైతు లకు పంపిణీ చేసినట్లు ఉన్న సమాచారంతో ఈ ఏడాది వ్యవసాయశాఖ దీనిపై దృష్టి సారించింది. గతేడాది రైతులు సాగు చేసిన మొక్కజొన్నపై తమకు ఈ కంపెనీ నుండి పండించిన పంటకు గిట్టుబాటు రాలేదని, కొంతమంది రైతులకు బకాయిలు ఉన్నాయని నెల రోజుల క్రితం గందరగోళం జరిగింది. వ్యవసాయశాఖ దీనిపై ఇటీవల విచారణ నిర్వహించడంతో పరిశ్రమకు చెందిన మధ్యవర్తులు కొంత నగదు రైతులకు జమచేసినట్లు సమాచారం. అయితే ఈ ఏడాదికూడా ఇదే పరిస్థితి కొనసాగటంతో పాటు అక్రమంగా పురుగుమందులు నిల్వచేయటంతో మండల వ్యవసాయశాఖ అధికారిణి నీలిమ అక్క డకు చేరుకొని 2615కేజీల విత్తనాలు, 25 కేజీల కలుపు నివారణ కెమికల్ సీజ్ చేసారు. వీటి విలువ సుమారు రూ.9లక్షలుగా తెలిపారు. దీనిపై 6(ఎ) కేసును నమోదుచేస్తున్నట్లు తెలిపారు.

# సెల్ ఫోన్లకు దూరంగా ఉండటం మంచిది

కారంచేడు (బాపట్ల) : అఅక్టోబరు18(టుడే విదుర):విద్యార్థులు గాని పెద్దలు గాని సెల్ ఫోన్లకు వీలైనంతవరకు దూరంగా ఉండాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు వాసిరెడ్డి అమర్నాథ్ అన్నారు. మనిషి జీవితం ఆనందంగా ఆహ్లాదకరంగా ఉండాలంటే అది వారి చేతుల్లోనే ఉంటుందని అన్నారు. మండలంలోని మైనే ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు గౌతమ బుద్ధ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ సెల్ ఫోన్లు వచ్చిన తర్వాత అవసరానికి నుంచి మనిషి వాటికి బానిస అయ్యారని అన్నారు. వాటి వలన చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు పూర్తిగా వారి జీవితం ఆందోళనకరంగా మారి వారి జీవిత లక్ష్యాలు చేజారి పోయే అవకాశం ఉ ందని చెప్పారు. సెల్ ఫోన్లు అధికంగా వాడటం వలన గేమ్ టంబ్ , ట్రిగ్గర్ ఫింగర్ , కార్పెల్ టనెల్ సెండ్రోమ్ , టెక్స్ట్ నెక్ , రౌండ్ షోల్డర్స్ , డ్రాపింగ్ హెడ్ సిండ్రోమ్ తదితర వ్యాధులు అనేకమందికి వచ్చాయని చెప్పారు. మీ వ్యాధుల వలన



అనేకమంది ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు జీవిత లక్ష్యాలను సాధించాలంటే కష్టపడి ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులే నిజమైన హీరోలని వారిని చూసి జీవిత పాఠాలు నేర్చుకోవాలి అన్నారు. ప్రముఖులైన ఏపీజే అబ్దుల్ కలాం, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి లాంటి వారి జీవితాలను విద్యార్థులు చదవాలని వారు పట్టిక వేదరికం నుండి అత్యున్నత స్థాయికి ఎంత కష్టపడి జీవితంలో పైకి వచ్చారో నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యార్లగడ్డ రాఘవయ్య , ప్రధానోపాధ్యాయులు సామ్రాజ్యం, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే హైవేపై లారీల మాయం!

రాజానగరం, అక్టోబరు18(టుడే విదుర): హైవేపై లారీల చోరీకి పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర ముఠాను ఎట్టకేలకు రాజానగరం పోలీసులు పట్టుకున్నారు. కొంతకాలంగా హైవేపై పార్క్ చేసిన లారీలను అపహరించి, రాత్రికి రాత్రే మాయం చేయడమే పనిగా ఎంచుకున్న ఈ ముఠా కోసం పోలీసులు మూడు రాష్ట్రాల్లో గాలించి చివరకు నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు. రాజానగరం పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో డీఎస్పీ వై.శ్రీకాం త్, సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ నిందితుల వివరాలు వెల్లడిం చారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్‌చెరువు గ్రామానికి చెందిన అబ్బిరెడ్డి నాగేశ్వరరావు హైవేపై గామన్ బ్రిడ్జ్ రోడ్డులో పాలచర్ల పంచాయతీ పరిధిలో ఏఎన్‌ఆర్ లారీ కాటా పేరున వేబ్రిడ్జ్ నడుపుతున్నాడు. దానిచెంతనే అతడి స్నేహితుడైన మన్యం గణేశ్వరరావు శ్రీకృష్ణా ఇన్ఫ్రా పేరుతో లారీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసు నిర్వహిస్తున్నాడు. వేబ్రిడ్జ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో లారీలను పార్కింగ్ చేస్తుంటారు. గతనెల 24న గణేశ్వరరావు తన బంధువుల వివాహం నిమిత్తం హైదరాబాద్ వెళ్తూ తనకు చెందిన నాలుగు టిప్పర్‌లను సదరు ఖాళీ స్థలంలో పార్క్ చేసి తాళాలు నాగేశ్వరరావు ఆఫీసులో ఇచ్చాడు. 26న ఉదయం వేబ్రిడ్జి వద్దకు వ చ్చి చూసేసరికి గణేశ్వరరావుకు చెందిన టిప్పర్లలో ఏపీ 39 డబ్ల్యూ 7729 నెంబరు కలిగిన టిప్పర్



కనిపించలేదు. దీంతో నాగేశ్వరరావు రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టా రు. సీసీ కెమెరాల ఆధారంగా ముమ్మర గాలింపు చేపట్టిన పోలీసు లు ఈనెల 17న కొవ్వూరు మండలం దొమ్మేరు హైవేపై పొదల్లో లారీని స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీ కేసలో రాజస్థాన్ రాష్ట్రంలో ని ధహెూటగావ్, ఖోహ్రీ తాలూకా భత్పూర్ జిల్లాకు చెందిన షాకత్ అలియాస్ షాకత్ ఖాన్, శేర్పూర్ గావ్, అల్వార్ జిల్లాకు చెందిన జమాల్ ఖాన్, సోహిల్, హైదరాబాద్‌లోని వనస్థలిపురానికి చెందిన మహ్మద్ ఫసిఉద్దీన్‌ను నిందితులుగా నిర్ధారించి అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. చోరీకి గురైన లారీ విలువ రూ.42 లక్షలు ఉంటుందన్నారు. గతంలో వీరిపై 5 కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ ప్రియకుమార్, హెడ్ కానిస్టేబుల్ అమ్మిరాజు, నరేష్ రాజు, సత్య నారాయణ, క్రైం సురేష్, బీవీ రమణను డీఎస్పీ అభినందించారు. కేసు దర్యాప్తు వేగవం తం గా చేపట్టిన డీఎస్పీ,సీఐను ఎస్పీ నరసింహ కిషోర్ అభినందించారు.

# ఎర్రగడ్డ ఆస్పత్రిలో డీ అడిక్షన్ సెంటర్



హైదరాబాద్,అక్టోబరు18(టుడే విదుర): రాష్ట్రంలో మత్తుకు బానిసైనవారి కోసం హైదరాబాద్ ఎర్రగడ్డలోని మానసిక చికిత్సాలయం (ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్) ప్రాంగణంలో అత్యాధునిక వసతులతో డీఅడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు వైద్యారోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ తెలిపారు. ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో ఇప్పటికే డీఅడిక్షన్ కేంద్రాలు ఉన్నాయని, అవసరాన్ని బట్టి మరిన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. సచివాలయంలో వైద్యారోగ్య శాఖ, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీఏఎన్‌బీ) ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను టీఏఎన్‌బీ డైరెక్టర్ సందీప్ శాండిల్య ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డ్రగ్స్ నిర్మూలన పోరాటంలో సమాజంలోని అన్ని వర్గాలనూ భాగస్వామ్యం చేయాలని సూచించారు. అన్ని విద్యాసంస్థల్లో యాంటీ నార్కోటిక్స్ టీమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# బీసీ బంద్ - అన్ని కుల, రాజకీయ పార్టీల మద్దతు



కరీంనగర్,అక్టోబరు18(టుడే విదుర): బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం జిల్లా బంద్‌కు బీసీ జేఏసీ సన్నాహక సమావేశాలతో అన్నివర్గాల మద్దతను కూడగట్టింది. 'బంద్ ఫర్ జస్టిస్' నినాదంతో జనాభా దామాషా ప్రకారంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ ఐక్యవేదిక ఇచ్చిన శనివారం రాష్ట్ర వ్యాప్తబంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, వామపక్ష పార్టీలు, టీజేఎస్, జాగృతితో పాటు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా), ప్రైవేట్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ కూడా బంద్‌కు సంఘీభావం ప్రకటించాయి. అలాగే బీసీల ఐక్యతను చాటే విధంగా అన్నికుల సంఘాలు సమావేశాలను ఏర్పాటు చేసుకొని బీసీ బందుకు మద్దతునిస్తూ తీర్మానించాయి. జిల్లా బీసీ సంఘాల జేఏసీ నాయకులు రాజకీయ పార్టీల నాయకులను, ప్రజాప్రతినిధులు, వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థల అధినేతలను కలిసి బంద్‌కు సహకరించాలని కోరారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బీసీ జేఏసీ డిమాండ్ చేస్తోంది. 42శాతం బీసీ రిజర్వేషన్‌పై కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో బీసీ జేఏసీ ఉద్యమ కార్యాచరణ ప్రకటించి శనివారం రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చింది. బీసీ బంద్‌కు బీజేపీ మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీకి 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపిస్తూ సంఘీభావంగా బంద్‌లో పాల్గొనాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చింది. బీఆర్ఎస్ పార్టీ కూడా జీవో 9 కోర్టులో నిలువదని, 42శాతం రిజర్వేషన్ల అమలులో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని, పార్లమెంట్‌లో చట్టం తెచ్చేందుకు ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలని, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీశ్రేణులు బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చింది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేస్తే అన్ని పార్టీలు మద్దతునిచ్చాయని, జీవో 9 విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ ద్వంద వైఖరితో వ్యవహ రించి 42శాతం రిజర్వేషన్లు అడ్డుకున్నాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తూ బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు సంఘీభావం ప్రకటించాయి. అలాగే మిగిలిన అన్ని పార్టీలు, కుల సంఘాలు, విద్యా, వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ సహకారాన్ని ఇవ్వడంతో బంద్ విజయవంతమవుతుందని జేఏసీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దారుణం.. ఫారెస్ట్ సిబ్బందిపై వేట కొడవళ్లతో దాడి



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబరు18(టుడే విదుర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ సిబ్బంది పై ఆదివాసీ పోడు రైతులు వేట కొడవళ్లతో దాడి చేశారు. కరకగూడెం మండలం అశ్వాపురపాడు గ్రామం అటవీ ప్రాంతంలో దాడి చేశారు వలస ఆదివాసీ పోడు రైతులు. పోడు భూమిలో ఆదివాసీ గిరిజనులు హార్వేస్టర్ మిషన్ ద్వారా వరి పంట కోస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహంతో వలస ఆదివాసీ గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, కోటేష్‌కి గాయాలయ్యాయి. గాయాలైన అధికారులకి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆదివాసీ పోడు రైతులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ అధికారులపై దాడి చేస్తే ఊరుకునేది లేదని ఆదివాసీ పోడు రైతులని పోలీసులు హెచ్చరించారు.

# 11 మంది బాలురపై లైంగిక దాడి

**వెలుగుచూస్తున్న సైదాబాద్ హోం అకృత్యాలు**
**స్టాఫ్‌గార్డ్ రహమాన్‌పై ఐదు పోక్సో కేసులు**
**బాధితుల సంఖ్య పెరిగే అవకాశం**



సైదాబాద్,అక్టోబరు18(టుడే విదుర):: హైదరాబాద్‌లోని సైదాబాద్ జువైనెల్ హోంలో స్టాఫ్ గార్డ్ రహమాన్ అకృత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే రెండు పోక్సో కేసులు నమోదైన గార్డుపై, తాజాగా మరో ముగ్గురు బాలురపై లైంగిక దాడి ఫిర్యాదులు రావడంతో పోలీసులు మొత్తం ఐదు పోక్సో కేసులు నమోదు చేశారు. కొన్ని నెలలుగా నిందితుడు రహమాన్ 11 మందికి పైగా బాలలను బెదిరించి లైంగిక దాడికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు హోంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను స్వాధీనం చేసుకుని, బాలలతో మాట్లాడి కీలక వివరాలు సేకరించారు. విచారణలో రహమాన్ అకృత్యాలు తెలుసుకుని పోలీసులు సైతం చలించిపోతున్నారు. ప్రస్తుతం దర్యాప్తులో మరో ఆరుగురు బాలురపై కూడా దాడి జరిగినట్లు నిర్ధారణ అయింది. పోలీసులు ఈ విషయంపై మరింత లోతుగా విచారణ చేస్తున్నారు. బాధితులు ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో, హోం నుంచి ఇప్పటికే విడుదలైన బాలలను కూడా పిలిపించి సమాచారం సేకరిస్తున్నారు. విచారణ పూర్తయితే బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న నిందితుడు రహమాన్‌ను కస్టడీకి తీసుకుని విచారణ చేసేందుకు పోలీసులు కోర్టును ఆశ్రయించారు.

# లండన్‌లో మీ అబ్బాయికి యాక్సిడెంట్ చికిత్సకు వెంటనే డబ్బు పంపండి!



హైదరాబాద్ సిటీ, అక్టోబరు18(టుడే విదుర):"లండన్‌లో మీ అబ్బాయికి యాక్సిడెంట్ అయింది. ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నాం. డబ్బు పంపించండి" అని చెప్పి హైదరాబాద్‌లో ఉంటున్న వృద్ధురాలికి వాట్సాప్ కాల్ చేసిన సైబర్ నేరగాళ్లు ఆమె దగ్గర నుంచి రూ.35.23లక్షలు కొల్లగొట్టారు. హైదరాబాద్‌కు చెందిన 61 ఏళ్ల వృద్ధురాలికి ఇటీవల వాట్సాప్ కాల్ వచ్చింది. తన పేరు డాక్టర్ స్టీవ్ రోడ్రిగ్జ్‌గా పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి.. తాను లండన్ సౌత్ మాంచెస్టర్ జనరల్ హాస్పిటల్‌లో యూరాలజిస్టుగా పనిచేస్తున్నట్లు తెలిపాడు. "మీ అబ్బాయికి లండన్ ఎయిర్‌పోర్టులో యాక్సిడెంట్ అయింది. తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతని సామాన్లు మిస్సవడంతో ఐడెంటిటీ దొరకలేదు. ఐడెంటిటీ లేకుండా అతన్ని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాలంటే బాగా డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాలకే ప్రమాదం" అని హెచ్చరించాడు. దీంతో ఆ తల్లి తన కుమారుడి ట్రీట్‌మెంట్ కోసం విడతలవారిగా రూ.35.23 లక్షలు బదిలీ చేసింది. ఆ తర్వాత తన కొడుకు ఆరోగ్య పరిస్థితి ఏంటో చెప్పాలని, ఫొటోలు, వీడియోలు పంపాలని కోరింది. అవతలి వ్యక్తులు స్పందించలేదు. అనుమానం వచ్చిన ఆమె.. తన కొడుకు మొబైల్‌కు కాల్ చేసింది. వెంటనే లిఫ్ట్ చేసిన కుమారుడు.. తాను బాగానే ఉన్నానని, యాక్సిడెంట్ జరగలేదని చెప్పాడు. అతని మాటలతో కంగుతిన్న తల్లి, సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# రాత్రి స్టోర్ రూమ్‌కి వెళ్లాడు.. తెల్లారేసరికి శవమయ్యాడు!

**నిమ్స్‌లో వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి**
**ఆస్పత్రిలో అనస్థీషియాలో ఇంటర్న్‌షిప్ చేస్తున్న నితిన్**
**సమగ్ర విచారణ జరపాలి.. మృతుడి సోదరుడి డిమాండ్**




నిమ్స్, అక్టోబరు18(టుడే విదుర): ఇంటర్న్‌షిప్ చేస్తున్న ఓ వైద్య విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన నిమ్స్ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. అతను ఆత్మహత్య చేసుకున్నాడని ఆస్పత్రి వర్గాలు చెబుతుండగా.. కుటుంబసభ్యులు, సహచర విద్యార్థులు మాత్రం మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మెదక్ జిల్లా కొల్చా మండలం తుమ్మలపల్లి తండాకు చెందిన రమావత్ లక్ష్మణ్, అమ్మి దంపతులకు కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు నితిన్(21) నిమ్స్ ఆస్పత్రిలో మూడేళ్ల అనస్థీషియా కోర్సు పూర్తిచేశారు. బోరబండలోని గిరిజన సంక్షేమ వసతిగృహంలో ఉంటూ నిమ్స్‌ఆస్పత్రిలో ఇంటర్న్‌షిప్ చేస్తున్నారు. ఆయన ఇంటర్న్‌షిప్ వచ్చే జనవరితో ముగియనుంది. గురువారం ఉదయం 8 గంటలకు విధులకు హాజరయ్యారు. మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ఆయన విధుల్లో ఉండాలి. రాత్రి 11.30 గంటలకు నితిన్ సీనియర్ టెక్నీషియన్ నరేశ్‌కు ఫోన్ చేశారు. అతను వచ్చాక, పడుకోమని చెప్పడంతో నితిన్ స్టోర్‌రూమ్‌కు వెళ్లారు. లోపలి నుంచి గడియ పెట్టుకోవడంతో శుక్రవారం ఉదయం స్టోర్ రూమ్‌ను శుభ్రం చేయాడానికి వెళ్లిన సిబ్బంది తలుపు తట్టగా నితిన్ తీయలేదు. గట్టిగా తలుపు నెట్టి, చూడగా.. నితిన్ చలనం లేకుండా కనిపించారు. వెంటనే ఆస్పత్రి సిబ్బంది వెళ్లి, సీపీఆర్ చేసినా ఫలితం లేకపోయిందని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. అయితే నితిన్ స్టోర్ రూమ్‌కు ఎందుకు వెళ్లారు? అక్కడ ఏం జరిగింది? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. పోస్టుమార్టం నివేదిక వస్తే కానీ, నితన్ మృతికి కారణాలు తెలియవని అధికారులు చెబుతున్నారు.

మృతిపై అనుమానాలు..!

కుమారుడి మరణవార్త తెలుసుకున్న తల్లిదండ్రులు ఆస్పత్రికి వచ్చి, కన్నీరుమున్నీరుగా విలపించారు. హాస్టల్‌లో ఉండే నితిన్ స్నేహితులు కొందరు నిమ్స్ ఆస్పత్రికి వచ్చి.. 'ఇది ఆత్మహత్య కాదు. ఎవరో చంపేసి ఉంటారు' అని అనుమానం వ్యక్తం చేశారు. నితిన్ మృతిపై సమగ్ర విచారణ జరపాలని అతని సోదరుడు పవన్ పోలీసులను కోరారు. కాగా, నితిన్‌తో పాటు ఇంటర్న్‌షిప్ చేస్తున్న విద్యార్థులు మాట్లాడుతూ.. తమకు పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. అనస్థీషియాలో మాత్రమే 24 గంటల పని విధానం ఉందన్నారు. నితిన్ మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పంజాగుట్ట పోలీసులు తెలిపారు. నితిన్ మృతి చెందిన స్టోర్ రూమ్‌లో ఆత్మహత్య చేసుకున్న దాఖలాలు కనిపించలేదని చెప్పారు.

# తీవ్ర విషాదం.. నీటి సంపులో పడి నాలుగేళ్ల బాలుడు మృతి




ఇంటర్నెట్ డెస్క్,అక్టోబరు18(టుడే విదుర): హైదరాబాద్‌లో తీవ్ర విషాదం నెలకొంది. గచ్చిబౌలిలో ప్రమాదవశాత్తూ నీటి సంపులో పడి నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు. గచ్చిబౌలి కాలనీలో వికారాబాద్ జిల్లా యాలల ప్రాంతానికి చెందిన బోయిని పరమేశ్వర్ నివాసం ఉంటున్నారు. గచ్చిబౌలి నానక్ రామ్ గూడాలోని ప్రభుత్వ పాఠశాలలో బోయిని పరమేశ్వర్ ఇద్దరు కుమారులు చదువుతున్నారు. ఇదే పాఠశాలలోని అంగన్వాడీలో చిన్న కుమారుడు నిఖిల్ తేజ్(4) చదువుతున్నారు. మధ్యాహ్నం సుమారు మూడు గంటల ప్రాంతంలో పిల్లలను ఇంటికి తీసుకురావడానికి ఆటో డ్రైవర్ వచ్చాడు. పాఠశాల వద్ద కేవలం ఒక కుమారుడు మాత్రమే ఉన్నాడని తండ్రి బోయిని పరమేశ్వర్ కు ఆటో డ్రైవర్ తెలిపాడు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు.. పాఠశాలకు చేరుకుని నిఖిల్ తేజ్ కోసం గాలించారు. పాఠశాల వెనుక వైపు ఉన్న నీటి సంపులో బాలుడు పడి ఉండటాన్ని గుర్తించారు. బాలుడు విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీసులకు తండ్రి బోయిని పరమేశ్వర్ ఫిర్యాదు చేశారు. మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సినిమా



## నేను తప్పులు చేశాను.. మరోసారి తన విడాకుల గురించి మాట్లాడిన సామ్



జీవితంలో తప్పు చేయని మనిషే ఉండడు. కానీ, ఆ తప్పును సరిద్దిదుకున్నవాడే ఎదుగుతాడు. అలాగే తాను చేస్తున్నాను అని హీరోయిన్ సమంత చెప్పుకొచ్చింది. తాజాగా ఆమె %చీణుఎ% వరల్డ్ సమ్మిట్ లో పాల్గొంది. ఈ సమ్మిట్ లో సామ్ తన వ్యక్తిగత విషయాల గురించి, తన కెరీర్ గురించి, నాగ చైతన్యతో జరిగిన విడాకుల గురించి, హెల్త్ గురించి మాట్లాడింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో తనపై వచ్చిన ట్రోల్స్.. ఆ సమయంలో ఆమె ఎలా ఉంది అనేది వివరించింది.' నా జీవితంలో ఏది జరిగినా అది ప్రజల సమక్షంలోనే జరిగింది. నేను ఎంత స్ట్రగుల్ అయ్యాను.. విడాకుల విషయంలో కానీ, హెల్త్ విషయంలో కానీ.. అన్ని పబ్లిక్ గానే జరిగాయి. ఎన్నో ట్రోల్స్, ఎంతోమంది జడ్జిమెంట్స్..సోషల్ మీడియాలో అలా ఉండబట్టే ఇలా జరిగిందని ఎన్నో మాటలు అన్నారు.డిపెండబిలిటీ అనేదానికి ఒక గమ్యస్థానం ఉండదు. అలా కొనసాగుతూనే ఉంటుంది. నా జీవితంలో పరిష్కారాలు నాకు తెలియవు. కానీ, నేను వాటి గురించి మాట్లాడుతున్నాను. నేను పర్ఫెక్ట్ కాదు. నేను తప్పులు చేశాను. దెబ్బలు తిన్నాను. కానీ, ఇప్పుడు నేను బెటర్ గా ఉండడానికి ప్రయత్నిస్తున్నాను.సోషల్ మీడియా వలన వచ్చే ఒత్తిళ్లు, అందులో అతి సంపన్నుల జీవితాలను చూసి సాధారణ ప్రజలు తమకు తామే అసమర్ధులుగా భావిస్తున్నారు. ప్రతి ఒక్కరూ.. బాగా రిచ్ గా బ్రతికే 1 శాతం మందినే చూస్తున్నారు. వారి ఇళ్లు, వారి వెకేషన్స్.. ఇవన్నీ మిగతావారిని డీమోటివ్ చేస్తున్నాయి' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

## బండ్ల ఇంట దీవాళీ బాష్.. ఇండస్ట్రీ మొత్తం హాజరు.. మరి అల్లు అరవింద్..?



: నటుడు, నిర్మాత బండ్ల గణేష్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మనసులో ఉన్న మాటను నిర్మొహమాటంగా బయటకు చెప్పే వ్యక్తుల్లో బండ్ల ముందు ఉంటాడు. దీనివలన ఆయన ఎంతోమంది స్నేహితులను కోల్పోయాడు. అయినా కూడా నిజాయితీగా మాట్లాడే తత్వాన్ని పోగొట్టుకోలేదు. ఒకప్పుడు నిర్మాతగా బిజీగా ఉన్న బండ్ల.. గత కొంతకాలంగా సైలెంట్ గా ఉంటున్నాడు. అప్పుడప్పుడు మీడియా ముందుకు రావడం తప్ప.. అంతగా కనిపించడం లేదు. అందుతున్న సమాచారం ప్రకారం మరోసారి బండ్ల నిర్మాతగా రీఎంట్రీ ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.బండ్ల గణేష్ – దీపావళీ పండగ విడదీయరాని అనుబంధం. ప్రతి ఏడాది ఎక్కువ క్రాకర్స్ తో ఫోటో దిగి సోషల్ మీడియాలో పెట్టడం, అది కాస్తా వైరల్ అవ్వడం చూస్తూనే ఉన్నాం. అయితే ఈసారి క్రాకర్స్ పండగను మరింత వెలుగులతో నింపాలని చూస్తున్నాడట. ఈ దీపావళికి ఇండస్ట్రీ మొత్తాన్ని పిలిచి తన ఇంట్లోనే పార్టీ ఇవ్వనున్నాడట. ఈ పార్టీకి ఇండస్ట్రీ మొత్తాన్ని పిలిచాడని తెలుస్తోంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి రానున్నట్లు సమాచారం. బాస్ వస్తున్నాడు అంటే.. ఇండస్ట్రీ మొత్తం కదిలి వస్తుంది.ఇక ఇండస్ట్రీ అంటే అల్లు అరవింద్ కూడా వస్తాడా.. ? ఆయనకు కూడా ఆహ్వానం అందిందా.. ? అనేది చాలామందిలో మెదులుతున్న ప్రశ్న. అదేంటి.. అల్లు అరవింద్ ఎందుకు రాడు.. వీరిద్దరి మధ్య విభేదాలు ఎప్పుడు వచ్చాయి.. అని అంటే ఒక్క సక్సెస్ మీట్ వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చేలా చేసింది. మొదటినుంచి బండ్ల – అల్లు అరవింద్ ఫ్యామిలీ సన్నిహితంగానే ఉండేది. బన్నీ హీరోగా తెరకెక్కిన ఇద్దరమ్మాయిలతో సినిమాను నిర్మించింది కూడా బండ్లనే. అప్పుడప్పుడు పార్టీల్లో, ఈవెంట్స్ లో కలుసుకుంటూనే ఉంటారు.

## నిజాయితీపరుడైన శ్రీరామ్ గా... శివాజీ...



గతంలో హీరో శివాజీ కన్నడ చిత్రం 'తాజ్ మహల్' ను తెలుగులో రీమేక్ చేసి చేతులు కాల్చుకున్నారు. ఆ తర్వాత సినిమా నిర్మాణానికి దూరమయ్యారు. అయితే ఇప్పుడు మరోసారి ఆయన నిర్మాతగా సాహసం చేస్తున్నారు. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై ఓ సినిమాను నిర్మిస్తున్నారు. ఇంకా పేరు నిర్ణయించని ఈ సినిమాలో ఆయన జంటగా లయ నటిస్తోంది. సుధీర్ శ్రీరామ్ ఈ చిత్రాని రచన, దర్శకత్వం చేస్తున్నారు. ఈటీవీ విన్ లో శివాజీతో కలిసి నైన్టీస్ వెబ్ సీరిస్ లో నటించిన బాల నటుడు రోహర్, అలీ, ధనరాజ్ ఇందులోనూ కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ తాజా చిత్రంలో శివాజీ పంచాయితీ సెక్రెటరీ శ్రీరామ్ గా నటిస్తున్నాడు. తప్పుని సమర్ధించలేని మనస్తత్వం, అన్యాయాన్ని సహించలేని వ్యక్తిత్వానికి మారుపేరుగా ఆయన పాత్ర ఉండబోతోంది. తన వల్ల మాత్రమే కాదు, ఏ ఒక్కరి వల్ల కూడా జనం ఇబ్బంది పడకూడదని ఆలోచించే పాత్ర అది. భార్య బిడ్డలే ప్రపంచంగా బతికే అతని జీవితంలో జరిగిన కొన్ని సంఘటనల సమాహారం ఈ సినిమా. దీపావళి పండగ సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేశారు. గ్రామీణ వాతావరణం ఆ పోస్టర్ లో కనిపిస్తోంది. దీపావళి సందర్భంగా కొత్త బట్టలు కట్టుకుని ఇంటికి దీపావళి పటాసులు తీసుకు వస్తున్నట్టుగా శివాజీ అందులో ఉన్నారు.

## హీరోగా మ్యూజిక్ మిసైల్... హీరోయిన్ కూడా ఫిక్స్




మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ హీరోగా సినిమా చేస్తారనే వార్త కొన్నేళ్లగా వైరల్ అవుతోంది. 'కుమారి 21 ఎఫ్' చిత్రం సమయంలో సుకుమార్ చెప్పిన మాట ఇది. అలాగే దిల్ రాజు కూడా దేవిని మా బ్యానర్‌లో హీరోగా పరిచయం చేస్తానని చెప్పారు. తాజాగా ఈ విషయంపై ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. దేవిశ్రీప్రసాద్ హీరోగా కొత్త జర్నీ ప్రారంభించనున్నారు. 'బలగం' ఫేం వేణు ఎల్దండి తెరకెక్కించనున్న 'ఎల్లమ్మ' సినిమాతో డీఎస్పీ హీరోగా పరిచయం కానున్నారని తెలిసింది. %దిల్‌రాజు ఈ చిత్రాన్ని నిర్మించనుండగా ఇందులో కథానాయికగా కీర్తి సురేశ్ నటించనున్నట్టు సమాచారం. దిల్‌రాజు సంస్థలో రెండు సినిమాలు చేయడానికి కీర్తి సురేశ్ సైన్ చేసినట్లు తెలిసింది. దిల్ రాజు నిర్మాతగా విజయ్ దేవరకొండ హీరోగా ఇటీవల ఓ చిత్రం ప్రారంభమైంది. అందులో హీరోయిన్‌గా కీర్తి నటిస్తోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే 'ఎల్లమ్మ' సినిమాలోనూ ఆమె నటించే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు.దేవిశ్రీ ప్రసాద్‌ని కథానాయకుడిగా పరిచయం చేయాలని చాలామంది అనుకున్నారు. ఓ సందర్భంలో దిల్ రాజు, మరోసారి సుకుమార్ బలంగా ప్రయత్నాలు కూడా చేశారు. కానీ దేవి తన మ్యూజిక్‌తోనే బిజీగా ఉండడంతో ఆయనకు ఇంట్రెస్ట్ ఉన్నా ఇటువైపు దృష్టి సారించలేదు. అయితే అప్పుడప్పుడు పాటల్లో కనిపిస్తూ తన కోరిక తీర్చుకునేవాడు. అయితే.. ఎట్టకేలకు ఇప్పుడు సై అన్నట్లు తెలిసింది. ఇటీవల 'ఎల్లమ్మ' కథని ఆయన విని కథ నచ్చడంతో అంగీకారం తెలిపినట్లు తెలిసింది. గతంలో ఈచిత్రం కోసం నాని, నితిన్ పేర్లు వినిపించాయి. ఫైనల్‌గా దేవిశ్రీ ప్రసాద్ వచ్చి చేరారు. త్వరలో ఈ సినిమా పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది.


## అద్దె ఇంటి నుండి అనాథ ఆశ్రమానికి... ఇప్పుడు హాస్పిటల్ కు..



వెండితెరపై ఒకప్పుడు తనదైన శైలిలో నటించి, నవ్వులు పూయించిన పావలా శ్యామల ప్రస్తుతం అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. తాజాగా ఆమె హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతున్నారు. ప్రేక్షకులను నవ్వించిన ఆ పెదవులు ఇప్పుడు సాయం కోసం అర్థిస్తున్నాయి. ఆమె జీవితపు చివరి దశలో ఆమె చిగురుటాకులా వణికిపోతున్నారు.రంగస్థలం నుండి చిత్రసీమలోకి అడుగుపెట్టిన పావలా శ్యామల ప్రముఖ హీరోల చిత్రాలలో నటించారు. నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. హాస్యనటిగా ఆమెకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు ఉండేది. అమ్మగా, అత్తగా పలు చిత్రాలలో నటించి ప్రేక్షకుల మెప్పు పొందారు. అయితే గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఆమె కొట్టుమిట్టాడుతున్నారు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ తో పాటు సినీ ప్రముఖులు, జర్నలిస్ట్ సంఘాలు సైతం ఆమెకు ఎప్పటికప్పుడు తగిన ఆర్థిక సాయం చేస్తూనే వస్తున్నాయి. అయితే... ఆర్థికంగా కుదేలు కావడంతో పాటు ఆరోగ్యం సహకరించకపోవడంతో కొంతకాలంగా ఆమె అనాధాశ్రమంలో ఉంటున్నారు. తన కూతురు కూడా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో మంచానికే పరిమితం కావడంతో శ్యామల మరింత దిగులు పడిపోయారు. ఎవరైనా మనసున్న వాళ్ళు తనకు, తన కూతురికి ఆర్థిక సాయం చేయమని ఆమె కోరుతున్నారు. మరి పావలా శ్యామల విజ్ఞప్తిని ఆలపించి, సినిమా రంగంలోని ప్రముఖులు ముందుకు వస్తారేమో చూడాలి.



# క్రీడావార్తలు



## 17 ఏళ్ల తర్వాత..



గువాహటి: బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో తన్వీశర్మ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. తద్వారా కనీసం కాంస్య పతకాన్ని ఖరారు చేసుకుంది. దాంతో ఈ చాంపియన్‌షిప్సలో 17 ఏళ్ల తర్వాత పతకం సాధించిన భారత మహిళా షట్లర్‌గా తన్వీ రికార్డు నెలకొల్పింది. ఈ టోర్నీలో చివరిసారిగా 2008లో సైనా నెహ్వాల్ స్వర్ణ పతకం నెగ్గిది. ఇక.. శుక్రవారం జరిగిన బాలికల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో తన్వీ శర్మ తొలి గేమ్ కోల్పోయినా వెనుకంజ వేయలేదు. పట్టువదలని పోరాటంతో 13-15, 15-9, 15-10తో సాకి మట్సుమోటో (జపాన్)పై నెగ్గింది. సెమీఫైనల్లో లి సి యా (చైనా)తో తన్వీ అమీతుమీ తేల్చుకోనుంది. అయితే మరో క్వార్టర్ ఫైనల్లో ఎనిమిదో సీడ్ ఉన్నతి హుడా 12-15, 13-15తో రెండో సీడ్ అన్యపత్ (థాయ్‌లాండ్) చేతిలో ఓటమి చవిచూసింది. బాలుర సింగిల్స్ రౌండ్-8 పోరులో జ్ఞానదత్తు 11-15, 13-15తో మూడో సీడ్ యాంగ్ మింగ్ (చైనా) చేతిలో పోరాడి ఓడాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో భవ్య/విశాఖ టోపో 9-15, 7-15 హంగ్ బింగ్/చౌ యున్ (తైపీ) చేతిలో క్వార్టర్‌ఫైనల్ పరాజయంతో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించారు.

## పాక్ వైమానిక దాడుల్లో ముగ్గురు క్రికెటర్ల మృతి..

## అఫ్ఘాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం





ఇంటర్నెట్ డెస్క్: పాక్ వైమానిక దాడుల్లో ముగ్గురు అఫ్ఘాన్ క్రికెటర్లు దుర్మరణం చెందడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరుకున్నాయి. ఈ ఘటనను అఫ్ఘాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) తీవ్రంగా ఖండించింది. త్వరలో శ్రీలంక, పాక్‌తో జరగాల్సిన త్రైపాక్షిక టీ20 సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది %పట్కాయ్ ప్రావిన్స్‌లో పాక్ దళాలు ఈ దాడులు చేశాయి. ఈ దాడిలో ఉంగూర్ జిల్లాకు చెందిన దేశవాళీ క్రికెట్ ప్లేయర్స్ కబీర్, సిబ్ఘతుల్లా, హరూన్ దుర్మరణం చెందారు. మరో ఏడుగురు గాయపడ్డారు. ఈ విషయాన్ని ఏసీబీ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ దాడులు పిరికిపంద చర్య అని మండిపడింది. ఈ ఘటనపై అఫ్ఘాన్ టీమ్ కెప్టెన్ రషీద్ ఖాన్ కూడా స్పందించాడు. త్రైపాక్షిక సిరీస్ నుంచి వైదొలగాలన్న నిర్ణయానికి మద్దతు తెలిపాడు. వైమానిక దాడులు ఆటవికచర్య అని మండిపడ్డాడు. సామాన్య పౌరులను టార్గెట్ చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశాడు. మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు గత వారం రోజులుగా అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ మధ్య సరిహద్దు వెంబడి పలుమార్లు ఘర్షణ తలెత్తిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఇరు వైపులా పదుల సంఖ్యలో జనాలు మరణించారు. ఇటీవల 48 గంటల పాటు ఇరు దేశాలు కాల్పుల విరమణను పాటించాయి. అయితే, పట్కాయ్ ప్రావిన్స్‌లో పాక్ మళ్లీ వైమానిక దాడులకు తెగబడటంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తతంగా మారింది.సరిహద్దు వెంబడి అర్గున్, బెర్మల్ జిల్లాలో నివాస ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయి. దోహాలో ఇరు దేశాలు చర్చలు జరుగుతున్న సమయంలో ఈ దాడి జరగడంతో అఫ్ఘానిస్థాన్ మండిపడింది. శాంతి ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది %ఈ ఘర్షణలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పందించారు. అఫ్ఘాన్, పాక్ వివాదాన్ని పరిష్కరించడం సులువేనని అన్నారు. పాక్ దాడి చేసినట్టు కూడా తనకు తెలిసిందని చెప్పారు. ఇప్పటికే తాను ఎనిమిది యుద్ధాలను ఆపేసినా రావాల్సిన క్రెడిట్ మాత్రం రాలేదని మరోసారి తన అసంతృప్తిని వెళ్లగక్కారు.

## స్టార్ క్రికెటర్‌పై కీర్తి సురేష్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్




టాలీవుడ్ హీరోయిన్ కీర్తి సురేష్ గురించి సినీ లవర్స్ కు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. నేను శైలజ సినిమాతో తెలుగు తెరకు పరిచయమై.. తర్వాత అనేక సినిమాల్లో నటించిన కీర్తి.. తనకంటూ ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించింది. ఇటీవలే వివాహం చేసుకుని కొత్త జీవితంలోకి అడుగు పెట్టింది. ఇది ఇలా ఉంటే.. తాజాగా టాలీవుడ్ షోలో పాల్గొన్న ఆమె.. అనేక విషయాలను షేర్ చేసుకున్నారు. ఈ క్రమంలో తనకు ఇష్టమైన క్రికెటర్ ఎవరో చెప్పేసింది. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం...టాలీవుడ్ టాప్ యాక్టర్ జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' అనే ఓటీటీ టాక్‌షోలో కీర్తి సురేష్ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఫేవరేట్ క్రికెటర్ గురించి కీర్తిని హోస్ట్ జగపతి బాబు ప్రశ్నించగా.. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తన ఫేవరేట్ క్రికెటర్ అని తెలిపింది. ధోనీఅంటే చాలా ఇష్టమని, ఆయనే తన మొదటి క్రష్ అని పేర్కొంది. చిన్ననాటి నుంచి ధోనీని ఆరాధిస్తున్నానని, ఆయన లాంటి వ్యక్తినే పెళ్లి చేసుకోవాలనే కోరిక కూడా ఉండేదని ఈ బ్యూటీ చెప్పుకొచ్చింది. గతంలో ఓ ఇంటరాక్టివ్ సెషన్‌లోనూ అభిమాన క్రికెటర్ గురించి ఓ ఫ్యాన్ ప్రశ్నించగా.. ధోనీ పేరును చెబుతూ 'తమ్బి, నమ్మ 7 ఎల్లప్పుడూ!'అని పేర్కొంది. ధోనీ జెర్సీ నెంబర్ 7 అన్న సంగతి అందరికీ తెలిసిందే.

## ఆ ఇద్దరి ఆట చూడాలని..



పెర్త్: భారత క్రికెట్ వెటరన్ స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకిదే చివరి ఆస్ట్రేలియా పర్యటనగా అంతా భావిస్తున్నారు. ఈనేపథ్యంలో 19 నుంచి టీమిండియా ఆడే మూడు వన్డేల సిరీసపై అక్కడి ఫ్యాన్స్ అమితాసక్తిని చూపిస్తున్నారు. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ల బ్యాటింగ్ నైపుణ్యాలను ప్రత్యక్షంగా తిలకించాలనే ఉద్దేశంతో టిక్కెట్ల కోసం పోటీపడుతున్నారు. దీంతో ఇప్పటికే ఈ సిరీసకు సంబంధించి లక్షా 75 వేల టిక్కెట్లు అమ్ముడుపోయినట్టు సమాచారం. మరోవైపు ఈ మూడు వన్డేల సిరీస్ కోసం జరిగిన ఫొటో సెషన్‌లో ఆసీస్ నుంచి హెడ్, స్టార్క్ భారత్ నుంచి ధ్రువ్ జురెల్, నితీశ్ కుమార్ పాల్గొన్నారు. ఇక రెండో రోజు శుక్రవారం కూడా భారత ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చారు. ప్రాక్టీస్‌లో భాగంగా వారంతా ఫీల్డింగ్ డ్రిల్స్‌పై దృష్టి సారించారు. రన్నింగ్‌తో పాటు క్యాచ్‌లను సాధన చేశారు. ఇదిలావుండగా.. జట్టులో అపార అనుభవజ్ఞులైన విరాట్, రోహిత్ ఉండడం కొత్త కెప్టెన్ గిల్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందని స్పిన్నర్ అక్షర్ పటేల్ అభిప్రాయపడ్డాడు. వారి సూచనలు, సలహాలతో తను నాయకత్వంలో మరింతగా రాటుదేలుతాడని ఆశించాడు. అలాగే డ్రెస్సింగ్ రూమ్‌లో యువ ఆటగాళ్లు కూడా వారి నుంచి చాలా నేర్చుకోవచ్చని తెలిపాడు.వన్డే ఫార్మాట్‌లో రోహిత్, కోహ్లీ అద్భుత ఆటగాళ్లని ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొనియాడాడు. ఈ ఇద్దరిలో విరాట్ అత్యుత్తమమైతే.. రోహిత్ కూడా అతడికి సమీపంలోనే ఉన్నట్టు చెప్పాడు. 'ఓపెనర్‌గా రోహిత్ తనదైన ముద్ర వేశాడు. అయితే ఆ ఇద్దరూ ఏదో ఒక దశలో ఆట నుంచి తప్పుకోవాల్సిందే. కానీ 2027 వన్డే వరల్డ్‌కప్ ఆడాలనే ప్రయత్నంలో వారున్నారు. నేను కూడా ఆ ఇద్దరు మెగా టోర్నీలో ఆడతారనే ఆశిస్తున్నా' అని హెడ్ తెలిపాడు.

## ఆసియా కప్ 2025 హీరో డకౌట్



ఇటీవల జరిగిన ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ ను ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ ఎవ్వరూ అంత ఈజీగా మర్చిపోలేరు. ఎందుకుంటే.. ఆ మ్యాచ్ ఇచ్చిన కిక్కు ఆ రేంజ్ లో ఉంది. మ్యాచ్ భారత్ ఓడిపోతుందేమోనని తీవ్ర నిరాశలో ఉన్న భారతీయ క్రికెట్ అభిమానులకు నేను ఉన్నానంటూ కేజీఎఫ్ లో హీరో మాదిరిగా హైదరాబాద్ డైమండ్ తిలక్ వర్మ ఎంట్రీ ఇచ్చాడు. మ్యాచ్ ను భారత్ వశం చేసే వరకు అతడు విశ్రమించలేదు. చివరకు భారత్ కు ట్రోఫీ అందించి..టోర్నీలోనే హీరోగా నిలిచాడు తిలక్ వర్మ. ఈ స్టార్ బ్యాటర్ తాజాగా జరిగిన దేశవాళీ మ్యాచ్ లో డకౌట్ అయ్యాడు. మరి.. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం..ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నీ రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌లో లైట్ గ్రూప్-డీలో భాగంగా హైదరాబాద్, ఢిల్లీ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతోంది. అయితే ఈ మ్యాచ్ లో హైదరాబాద్ కెప్టెన్ తిలక్ వర్మ సిల్వర్ డక్‌గా(%ఉష్ట్రఅశ్రీఖని ఋతీఋ ణబఒని ాౌబ్%) వెనుదిరిగి తీవ్రంగా నిరాశపర్చాడు. ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన తిలక్ వర్మను పరుగుల ఖాతను ఓపెన్ చేయనివ్వకుండానే ఢిల్లీ కెప్టెన్ ఆయుష్ బదోని ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్ చేర్చాడు. దాంతో హైదరాబాద్ జటు బంతి వ్యవధిలోనే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఆసియా కప్ 2025 ఫైనల్లో పాకిస్థాన్‌పై చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడి టాక్ ఆఫ్ ది నేషన్‌గా నిలిచిన తిలక్ వర్మ ఆ జోరును రెడ్ బాల్ ఫార్మాట్‌లో కొనసాగించలేకపోయాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు ముందు తిలక్ ఆడే ఏకైక రంజీ మ్యాచ్‌లో విఫలమవడంతో అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ తొలి ఇన్నింగ్స్‌లో 151 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 529 పరుగుల భారీ స్కోర్ చేసి డిక్లేర్ చేసింది. ఆయుష్ దోసేజ(209 నాటౌట్),

## కాలింగ్‌వుడ్ కనిపించుటలేదు



లండన్: అవును..ఇంగ్లండ్ మాజీ కెప్టెన్, ప్రస్తుత ఆ దేశ జట్టు సహాయ కోచ్ పాల్ కాలింగ్‌వుడ్ కనిపించడంలేదు. గత మే నుంచి అతడు మిస్సవడం ఇంగ్లండ్ క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. 2005 యాషెస్ సిరీస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు సభ్యులు ఇటీవల ఇక్కడ సమావేశమయ్యారు. ముఖ్యమైన ఈ భేటీకి కూడా కాలింగ్‌వుడ్ హాజరు కాలేదు. హామిల్టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టెస్ట్ సందర్భంగా చివరిసారి కాలింగ్‌వుడ్ కనిపించాడు. వ్యక్తిగత కారణమని చెప్పి ఆ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా జట్టును వీడిన పాల్ జాడ అప్పటినుంచి కానరాలేదు. భారత్‌తో ఇటీవల జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీసకూ అతడు హాజరు కాలేదు. అయితే కాలింగ్‌వుడ్ గతంలో పలు సెక్స్ కుంభ కోణాలు, పన్ను ఎగవేత ఆరోపణలు ఎదుర్కొన్నాడు. అంతేకాదు ఓ సంస్థలో పెట్టుబడిపెట్టి భారీగా నష్టపోయాడట. వీటన్నింటికీ, పాల్ కనిపించకపోవడానికి లింకు ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## సఫారీల దూకుడు వరుసగా నాలుగో విజయం




%కొలంబో: తమ ఆరంభ మ్యాచ్‌లో ఘోర పరాభవం తర్వాత దక్షిణాఫ్రికా మహిళల జట్టు అదరగొడుతోంది. శుక్రవారం శ్రీలంకతో జరిగిన వన్డేలో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన సఫారీలు పది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. మహిళల వన్డే వరల్డ్‌కపలో వారికిది వరుసగా నాలుగో గెలుపు కాగా, పట్టికలో ఈ జట్టు 8 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇక తమ ఛేదనను ఓపెనర్లు వోల్వార్ట్ (60 నాటౌట్), బ్రిట్స్ (55 నాటౌట్) ఇద్దరే ముగించడం విశేషం. అయితే దాదాపు ఐదు గంటల పాటు వర్షంతో ఆగిన ఈ మ్యాచ్‌ను చివరకు 20 ఓవర్లకు కుదించారు. దీంతో నిర్ణీత ఓవర్లలో శ్రీలంక 7 వికెట్లను కోల్పోయి 105 పరుగులు సాధించింది. ఓపెనర్ విష్మి (34) టాప్ స్కోరర్. స్పిన్నర్ ఎంలబాకు మూడు, పేసర్ క్లాస్‌కు రెండు వికెట్లు దక్కాయి. లంక 12 ఓవర్లలో 46/2 స్కోరుతో ఉన్న సమయంలో భారీ వర్షంతో బ్రేక్ ఏర్పడింది. ఆ తర్వాత మిగిలిన 8 ఓవర్లలో వేగంగా ఆడి 59 పరుగులు చేసి ఐదు వికెట్లను కోల్పోయింది. అనంతరం సఫారీలకు 121 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించగా, 14.5 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 125 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు వోల్వార్ట్, బ్రిట్స్ లంక బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొంటూ లక్ష్యం వైపు కదిలారు. చక్కటి సమన్వయంతో ఆడిన ఈ జోడీ 13వ ఓవర్‌లో చెరో రెండు ఫోర్లు బాదడంతో 18 పరుగులు వచ్చాయి. అలాగే 41 బంతుల్లో వోల్వార్ట్ హాఫ్ సెంచరీ చేయగా.. చివర్లో 4,6తో మ్యాచ్‌ను ముగించిన బ్రిట్స్ సైతం 42 బంతుల్లో 55 పరుగులతో అజేయంగా నిలిచింది.

# బిజినెస్



## ధన త్రయోదశి ఎఫెక్ట్..
## రికార్డు స్థాయికి బంగారం ధర



ఇంటర్నెట్ డెస్క్: అంతర్జాతీయ పరిస్థితులు, దేశీయంగా పండుగ సీజన్ నెలకొనడంతో బంగారం ధరలు గత వారం రోజులుగా పెరుగుతూనే ఉన్నాయి. శుక్రవారం తొలిసారిగా రూ1.35 లక్షల ఆల్ టైమ్ రికార్డు స్థాయిని చేరి ఆ తరువాత కాస్త తగ్గాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ రేట్లు ఏకంగా 58 శాతం పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (శనివారం) ఉదయం 6.30 గంటలకు 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,32,780గా ఉంది 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,21,710 వద్ద తచ్చాడుతుండగా 18 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.9,959ల ధర పలుకుతోంది. ఇక వెండి ధరలో తగ్గుదల కనిపించింది. కిలో వెండి రేటు ప్రస్తుతం రూ. 1,84,900గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా స్పాట్ గోల్డ్ ధరలు ఔన్స్‌కు (31.10 గ్రాములు) 4,300 డాలర్ల వద్ద తచ్చాడుతున్నాయి.%ధరలు ఇంతలా పెరుగుతున్నా డిమాండ్‌కు ఢోకా లేదని దేశంలోని జువెలర్స్ సంస్థలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి. కుటుంబాల్లో నగదు లభ్యత పెరగడం, జీఎస్టీ సంస్కరణలు, పే కమిషన్ ఏరియర్స్ చెల్లింపులు, ద్రవ్యోల్బణం తగ్గుదల వంటివన్నీ ప్రజలను బంగారం కొనుగోళ్లకు ప్రోత్సహిస్తున్నాయి. ఓవరాల్ డిమాండ్ అధికంగానే ఉందని ప్రముఖ జెవెలర్స్ సంస్థలు చెబుతున్నాయి. బంగారం విక్రయాలు మరింత పెంచేందుకు పలు ప్రమోషనల్ ఆఫర్లు, రేట్ గ్యారెంటీలు వంటివి కూడా ప్రకటిస్తున్నాయి. చిన్న చిన్న బంగారు కాయిన్స్‌ను ఇళ్లకు కూడా డెలివరీ చేస్తున్నాయి.

## రిలయన్స్ లాభం రూ.18,165 కోట్లు



న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై-సెప్టెంబరు త్రైమాసికం (క్యూ2)లో కార్పొరేట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) కన్సాలిడేటెడ్ నికర లాభం 9.6% పెరిగి రూ.18,165 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో లాభం రూ.16,563 కోట్లుగా ఉంది. సమీక్షా కాలంలో మొత్తం రెవెన్యూ 9.9 శాతం పెరుగుదలతో రూ.2,83,548 కోట్లుగా నమోదైంది. రిటైల్, టెలికాం వ్యాపారాలు బలమైన వృద్ధిని నమోదు చేయడంతో పాటు కంపెనీకి అత్యంత కీలకమైన ఆయిల్, కెమికల్ రంగాలు రికవరీ సాధించడం ఈ వృద్ధికి ప్రధానంగా దోహదపడినట్టు ఆర్ఐఎల్ తెలిపింది. అయితే ఇన్వెంటరీ నష్టాలు మొత్తం ఆదాయాలను ప్రభావితం చేశాయని, జూన్ త్రైమాసికానికి ప్రకటించిన రూ.26,994 కోట్లతో పోల్చితే లాభం 33% తగ్గిందని వివరించింది. టెలికాం విభాగంలో కొత్త కస్టమర్ల జోడింపు, ఒక్కో వినియోగదారునిపై పుంజుకున్న ఆదాయం, వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులు ప్రపంచంలోనే అతిపెద్ద సేవగా మారడం.. టెలికాం సర్వీసుల విభాగంలో ఆదాయం 13% పెరగడానికి దోహదపడ్డాయి. ఈ ఏడాది జూన్ 30 నాటికి కంపెనీ రుణ భారం రూ.3.38 లక్షల కోట్లుండగా సెప్టెంబరు 30వ తేదీ నాటికి రూ.3.48 లక్షల కోట్లకు పెరిగిందిజామ్‌నగర్‌లోని రెండు రిఫైనరీలు, పెట్రో కెమికల్ ప్లాంట్లు మెరుగైన పనితీరు ప్రదర్శిస్తున్నాయి. క్యూ2లో స్థూల లాభం (ఎబిటా) 21% వృద్ధితో రూ.15,008 కోట్లకు చేరింది. త్రైమాసిక రిఫైనింగ్ సామర్థ్యం 2.08 కోట్ల టన్నులుగా ఉంది. ఒక త్రైమాసికంలో అత్యధిక సామర్థ్యం ఇదే. అయితే క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గడం వల్ల నిల్వ చేసిన ఇన్వెంటరీ విలువ గణనీయంగా పడిపోయింది. ఫలితంగా ఇన్వెంటరీ నష్టం రెట్టింపై రూ.8,421 కోట్లకు చేరింది. రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన వినియోగ వస్తువుల విభాగం రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ (ఆర్‌సీపీఎల్) స్థూల ఆదాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో రూ.9,850 కోట్లకు చేరింది. డిసెంబరు త్రైమాసికంలో ఈ విభాగం ఆదాయం రూ.5,400 కోట్లుందని కంపెనీ సీఎఫ్ఓ వి.శ్రీకాంత్ అన్నారు. టెలికాం, డిజిటల్ వ్యాపారాల అనుబంధ విభాగం జియో ప్లాట్‌ఫామ్స్ లాభం క్యూ2లో 13% పెరిగి రూ.7,379 కోట్లకు చేరింది. ఈ వ్యాపారానికి కీలకమైన నాలు గు విభాగాల్లోనూ.. డేటా మినిట్ వినియోగం, డేటా వినియోగం, ఒక్కో వినియోగదారునిపై సగటు ఆదా యం (ఆర్పు), మొత్తం చందాదారుల సంఖ్యలో వృద్ధి నమోదైంది. క్యూ1తో పోల్చితే క్యూ2లో ఆర్పు రూ.208.8 నుంచి రూ.211.4కి పెరిగింది. వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్ జియో ఎయిర్ ఫైబర్ చందాదారుల సంఖ్య 95 లక్షలకి చేరింది. ప్రపంచంలో ఏ ఇతర ఆపరేటర్ల చందాదారుల కన్నా ఇది అధికం. కాగా రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ లాభం వార్షిక ప్రాతిపదికన 22% వృద్ధితో రూ.3,457 కోట్లకు చేరింది. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలోని జియో స్టార్ రూ.7,232 కోట్ల ఆదాయంపై రూ.1,322 కోట్ల నికరలాభం ప్రకటించింది. రిలయన్స్ క్విక్ హైపర్-లోకల్ కామర్స్ 1,000 నగరాలకు విస్తరించగా.. 5,000 పిన్‌కోడ్ ప్రాంతాలకు కార్యకలాపాలు విస్తరించాయి. ఈ విభాగంలో పోటీదారులందరినీ పక్కకు నెట్టి రిలయన్స్ అగ్రస్థానంలో నిలిచింది. 10 నగరాల్లో ఆర్డర్ చేసిన 30 నిమిషాల్లోగా డెలివరీ ఇస్తామన్న హామీతో ఈ క్విక్ హైపర్ లోకల్ డెలివరీలను ఎలక్ట్రానిక్స్, విడిభాగాలకు కూడా విస్తరించారు. కాగా జియోమార్ట్ 58 లక్షల మంది కొత్త కస్టమర్లను చేర్చుకుంది. "ఓ2సీ, జియో, రిటైల్ వ్యాపార విభాగాలు అందించిన వాటాతో రెండో త్రైమాసికంలో రిలయన్స్ అద్భుతమైన పనితీరు ప్రదర్శించింది. డిజిటల్ సర్వీసుల వ్యాపారం కొత్త చందాదారులను చేర్చుకుంటూ పాజిటివ్ ధోరణిని ముందుకు నడిపిస్తోంది. ఇటీవల ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలు వినియోగ వృద్ధికి ఊతంగా నిలిచాయి. ఇవన్నీ కలిసి మా ఆదాయం, ఎబిటా శక్తివంతంగా ఉండేందుకు దోహదపడుతున్నాయి."

## బీ న్యూలో దీపావళి ఆఫర్లు

హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 150కి పైగా స్టోర్లను నిర్వహిస్తున్న బీ న్యూ మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ దీపావళి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ప్రతి పండగకు వినియోగదారులకు మరింత ఆనందాన్ని పంచాలన్న లక్ష్యంతో ఈ ప్రత్యేక ఆఫర్లను తీసుకువచ్చినట్లు సంస్థ సీఎండీ వైడీ బాలాజీ చౌదరి, సీఈఓ వై సాయి నిఖిలేష్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై సాయి నితేష్ తెలిపారు. దీపావళి ప్రత్యేక ఆఫర్లలో భాగంగా మొబైల్, స్మార్ట్ టీవీని కేవలం రూ.14,911కు, మొబైల్‌తో పాటు కూలర్‌ను రూ.12,911కు అందించనున్నట్లు తెలిపారు. టీవీ కొనుగోలుపై రూ.10,000 వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్, బజాజ్ కార్డ్‌తో రూ.5,000 వరకు క్యాష్‌బ్యాక్, ఎస్‌బీఐ కార్డ్‌పై 10 శాతం ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్, యాక్సెసరీస్‌పై 85% వరకు డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు చెప్పారు.




## యూకో బ్యాంక్‌లాభం రూ.620 కోట్లు

ప్రభుత్వ రంగంలోని యూకో బ్యాంక్.. సెప్టెంబరుతో ముగిసిన ద్వితీయ త్రైమాసికంలో రూ.620 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే లాభం 2.82 శాతం వృద్ధి చెందింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం వ్యాపారం 13.23 శాతం వృద్ధితో రూ.4,73,704 కోట్ల నుంచి రూ.5,36,398 కోట్లకు పెరిగిందని యూకో బ్యాంక్ ఎండీ, సీఈఓ అశ్వనీ కుమార్ తెలిపారు. మొత్తం డిపాజిట్లు కూడా 10.85 శాతం పెరిగి రూ.2,75,777 కోట్ల నుంచి రూ.3,05,697 కోట్లకు చేరుకున్నాయి. కాగా నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) రూ.2,533 కోట్లు, నికర వడ్డీ మార్జిన్



3.08 శాతంగా ఉన్నట్లు బ్యాంక్ పేర్కొంది. మరోవైపు స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏ) 3.18 శాతం నుంచి 2.56 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.73 శాతం నుంచి 0.43 శాతానికి తగ్గినట్లు తెలిపింది. ప్రొవిజన్ కవరేజీ నిష్పత్తి 96.99 శాతంగా ఉందని పేర్కొంది.

## దివాలీ ధమాకా!



ముంబై: భారత స్టాక్ మార్కెట్ దీపావళికి ముందే పండగ చేసుకుంటోంది. ప్రామాణిక ఈక్విటీ సూచీలు వరుసగా మూడో రోజూ ర్యాలీ తీశాయి. బ్యాంకింగ్ దిగ్గజాలు, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో కొనుగోళ్లతో పాటు దేశీయ, విదేశీ సంస్థాగత పెట్టుబడుల దన్నుతో సెన్సెక్స్ శుక్రవారం ఒక దశలో 704.58 పాయింట్లు ఎగబాకి 84,172.24 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి 484.53 పాయింట్ల లాభంతో 83,952.19 వద్ద స్థిరపడింది. ఈ జూన్ 27 తర్వాత సూచీకిదే గరిష్ఠ ముగింపు స్థాయి. ఇక నిఫ్టీ 124.55 పాయింట్ల వృద్ధితో సరికొత్త ఏడాది గరిష్ఠ స్థాయి 25,709.85 వద్ద ముగిసింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.466.92 లక్షల కోట్లు (5.31 లక్షల కోట్ల డాలర్లు)గా నమోదైంది. మిడ్‌వెస్ట్ ఐపీఓ బంపర్ హిట్: తెలంగాణకు చెందిన గ్రానైట్ కంపెనీ మిడ్‌వెస్ట్ లిమిటెడ్ రూ.451 కోట్ల ఐపీఓకు భారీ స్పందన లభించింది. శుక్రవారంతో ముగిసిన ఈ పబ్లిక్ ఇష్యూ ఏకంగా 87.89 రెట్ల స్పందన లభించింది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం.. ఐపీఓలో భాగంగా కంపెనీ 31,17,460 (31.17 లక్షల) షేర్లను విక్రయానికి పెట్టగా.. ఇన్వెస్టర్ల నుంచి ఏకంగా 27,39,83,178 (27.40 కోట్లు) షేర్ల కొనుగోలుకు బిడ్లు దాఖలయ్యాయి. సంస్థాగతేతర ఇన్వెస్టర్ల కోసం కేటాయించిన షేర్లకు ఏకంగా 168.07 రెట్ల సబ్‌స్క్రిప్షన్ లభించగా.. అర్హులైన సంస్థాగత కొనుగోలుదారుల (క్యూఐబీ) నుంచి 139.87 రెట్ల బిడ్లు వచ్చాయి. రిటైల్ పెట్టుబడిదారుల నుంచి 24.26 రెట్ల బిడ్లు లభించాయి.

## భారత బ్యాంకింగ్ రంగంలో మరో పెద్ద డీల్!




ఇంటర్నెట్ డెస్క్: భారతీయ ప్రైవేట్ బ్యాంకింగ్ సెక్టార్‌లో మరో పెద్ద డీల్ జరుగబోయే సూచనలు కనిపిస్తున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దుబాయ్ బేస్డ్ ఎమిరేట్స్ %చీదీణ% బ్యాంక్ ఈ కొత్త డీల్ చేయబోతున్నట్టు సమాచారం. %=దీూ% బ్యాంక్‌లో 60 శాతం మెజారిటీ స్టేక్‌ను స్వాధీనం చేసుకోవాలని %చీదీణ% చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఎమిరేట్స్ %చీదీణ, ఖూజు%లోని ప్రముఖ బ్యాంకుల్లో ఒకటి. అనుకున్నట్టుగానే ఈ డీల్ విజయవంతమైతే, ప్రమోటర్ కేటగిరీ లేకుండా వంద శాతం పబ్లిక్ షేర్‌హోల్డర్లు కల్గిన %=దీూ% బ్యాంక్‌లో విదేశీ ఇన్వెస్టర్ ఎంట్రీ ఇచ్చినట్టు అవుతుంది. భారతదేశంలోని బ్యాంక్‌లో 60% స్టేక్‌ను సుమారు 3 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడానికి ఎమిరేట్స్ బ్యాంకు సిద్ధమవుతోంది. ఈ ట్రాన్సాక్షన్ పూర్తిగా ఫ్రెష్ ఎక్విటీ ఇష్యూయన్స్ ద్వారా జరుగుతుందని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ ప్రక్రియలో, కంపెనీ తన షేర్ హోల్డర్లకు లేదా ఇతర ఇన్వెస్టర్లకు కొత్త షేర్లను అందజేస్తుంది. దీనివల్ల ఆ ఇన్వెస్టర్లు కంపెనీలో యాజమాన్య హక్కులను పొందుతారు. సదరు కంపెనీ ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న షేర్లను అమ్మడం కాకుండా , బదులుగా కొత్త షేర్లను జారీ చేస్తుంది. ఈ నిధులు సాధారణంగా కంపెనీ వృద్ధికి, విస్తరణకు, లేదా ఆర్థిక స్థిరత్వానికి ఉపయోగిస్తారు. %=దీ×% మార్గదర్శకాల ప్రకారం, విదేశీ బ్యాంకులు భారతీయ ప్రైవేట్ బ్యాంకుల్లో 49 శాతం వరకు స్టేక్‌ను సొంతం చేసుకోవచ్చు. అయితే మెజారిటీ స్టేక్ కోసం ప్రత్యేక అనుమతులు అవసరమవుతాయి. ఈ డీల్ %=దీూ% బ్యాంక్‌కు మరింత క్యాపిటల్ అందించి, ఆ సంస్థ ఇంకా బలోపేతం అవడానికి ఆస్కారం ఉంటుంది. ఇలాఉంటే, ఎమిరేట్స్ %చీదీణ% వంటి గ్లోబల్ ప్లేయర్ ప్రవేశంతో, భారత-మధ్యప్రాచ్య బ్యాంకింగ్ టై-అప్‌లు మరింత బలపడతాయని ఆర్థిక నిపుణుల అంచనా.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006